www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 90 గురువారం, డిసెంబర్ 25, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

**బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం**

**అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో ఛైర్మన్**

**తిరుపతి,డిసెంబర్ 24 :** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్–2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు మిగతా2లో...




**బీఆర్ఎస్ పార్టీ,కేసీఆర్ చరిత్ర ఖతమే... మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు.**

**ఇవాళ చెబుతున్నా మీడియా మిత్రులు రాసుకోండి.. 2029 ఎన్నికల్లో (ఒకవేళ 119 సీట్లే ఉంటే).. 80కి పైగా సీట్లతో మా ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఒక వేళ 150 సీట్లకు పెరిగితే 100కు పైగా సీట్లతో తెలంగాణలో గెలుస్తాం, రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెస్తాం: సీఎం రేవంత్**

## నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే...

**మహబూబ్‌నగర్,డిసెంబర్ 24 :** మాజీ సీఎం కేసీఆర్ టార్గెట్ గా నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి. ఓ రేంజ్ లో కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కేసీఆర్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి అంతే ఘాటుగా బదులిచ్చారు సీఎం రేవంత్. కొడంగల్ లో కొత్త సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ మాట్లాడారు. కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం.. కేసీఆర్ ను అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం అని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.అయ్య పేరు చెప్పుకుని బతికే నువ్వు.. గుంటూరు, గుడివాడలో చదువుకున్నావు..నీకేం తెలుసు తెలంగాణ గురించి, మా పౌరుషం గురించి. నువ్వు కాదు మొత్తం నీ జాతినంతా తెచ్చుకో. ఎక్కడికి రావాలో మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

**రాత్రిపూట గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**




**హైదరాబాద్, 24 :**తెలుగు రాష్ట్రా లను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. మిగతా2లో...

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

- రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ
- తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా




**హైదరాబాద్,డిసెంబర్ 24 :** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని మిగతా2లో...

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

**ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ**

**కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత**

**వికాలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్**



**గుంటూరు,డిసెంబర్ 24 :** గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి మిగతా2లో...

## వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

**నేటి తరానికి వాజ్‌పేయ్ విలువలు ఆదర్శం**

**నేడు వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ**

**బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**



**విజయవాడ,డిసెంబర్ 24 :** అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మిగతా2లో...



## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పారు

**రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే**

**బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు**

**మెదక్,డిసెంబర్ 24 :** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, మిగతా2లో...

## సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త




**పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా**

**నేరుగా విడుదల చేస్తానని ప్రకటన**

**గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు**

**గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన**

**కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి**

**కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి**

**మహబూబ్‌నగర్,డిసెంబర్ 24 :** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా2లో...

## నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

- రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజనరీ నేత
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్



**నిజామాబాద్,డిసెంబర్ 24 :** రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ. 1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. మిగతా2లో...

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**కరీంనగర్,డిసెంబర్ 24 :** గ్రామ పంచాయతీలకు నెల రోజుల్లోగా నిధులు విడుదల చేయా లని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడ లు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రం లోని పంచాయతీలకు నిధులు మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. సుపరిపాలన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యాత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

# నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

(మొదటి పేజీ తరువాయి)

వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు.'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించింద్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగిరి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెల్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తింద్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచింద్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు.

ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు.

అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక పక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

# వైకుంఠ ఏకాదశికి సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,డిసెంబర్ 24 :** యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశికి బారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అర్చకులు ఆహ్వానించారు. సిఎంను ఆయన నివాసంలో కలిసిన వీరు స్వామి ప్రసాదాలను అందించి, వైకుంఠ ఏకాదశి దర్శానానికి ఆహ్వానించారు.



# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు.ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్ర తలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి విపరీతంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులతోపాటు శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత ఈ డిసెంబర్ నెలాఖరు వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు

# పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# నేనున్నంత కాలం..
# నీకు అధికారం కల్లే...

(మొదటి పేజీ తరువాయి)

చెప్పు. నువ్వు మా ఊరికన్నా రా, మేము నీ ఊరికన్నా వస్తాం.ఎవరు భయపడు తున్నారో సంగతి తేలుస్తా.గతంలో చెప్పా.. గజ్వేల్ కి వస్తా నీ నెత్తి మీద కాలు పెట్టి తొక్కుతా అని చెప్పా.ఇవాళ చెబుతున్నా మీడియా మిత్రులు రాసుకోండి.. 2029 ఎన్నికల్లో (ఒకవేళ 119 సీట్లే ఉంటే).. 80కి పైగా సీట్లతో మా ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఒక వేళ 150 సీట్లకు పెరిగితే 100కు పైగా సీట్లతో తెలంగాణలో గెలుస్తాం, రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెస్తాం. ఇది మా సవాల్. కేసీఆర్, కేటీఆర్,హరీశ్, దయాకర్ రావు, వినోద్, కృష్ణారావు..2029లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తా, ఇది నా సవాల్ చేతనైతే కాసుకో.నీ రాజకీయం ఏంటో నేను చూస్తా. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డ మీద నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారం అనేది ఇక కల. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. ఎవడైనా చర్చించుకుంటే పొద్దుపోనప్పుడు మాట్లాడుకోవడానికి పనికొచ్చే చరిత్ర తప్ప.. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్రానికి మీ వల్ల ఒరిగేది ఏమీ లేదు" అంటూ నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి.

# రాజకీయ పార్టీ పెట్టే దిశగా మాజీ మావోలు

### సంకేతాలు ఇచ్చిన మల్లోజుల వేణుగోపాల్



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**ఇప్పటి వరకు లొంగిపోయిన 600కు పైగా మావోయిస్టులు మరోసారి ఆయుధాలు చేపట్టబోమన్న మల్లోజుల ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయంగా ముందుకెళ్తామని వెల్లడి దేశ రాజకీయాల్లో మరో కొత్త పరిణామం చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మాజీ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోనూ, తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నల నేత ృత్వంలో త్వరలో ఒక కొత్త రాజకీయ పార్టీ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పార్టీ సాయుధ మార్గాన్ని వదిలి, పూర్తిగా భారత రాజ్యాంగ పరిధిలోనే పనిచేస్తుందని సమాచారం.తాజాగా, ఆశన్న ఒక జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయంపై స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. మరోసారి ఆయుధాలు చేపట్టే ప్రసక్తే లేదని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయంగా ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు.గత అక్టోబర్‌లో సోనూ 60 మంది, ఆశన్న 210 మంది మావోయిస్టు కేడర్లతో పాటు ఆయుధాలతో లొంగిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా వివిధ రాష్ట్రాల్లో లొంగుబాట్ల పరంపర కొనసాగుతోంది. ఇటీవల తెలంగాణ డీజీపీ ఎదుట 41 మంది నక్సలైట్లు 24 ఆయుధాలతో లొంగిపోయారు.ఇంటెలిజెన్స్ వర్గాల అంచనా ప్రకారం ఇప్పటికే 600 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. వీరంతా ప్రస్తుతం మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పోలీస్ కేంద్రాల్లో ఉన్నారు. కేంద్ర హోంశాఖ నిర్దేశించిన గడువు పూర్తయ్యాక వీరంతా సాధారణ జీవితంలోకి వస్తారని అధికారులు చెబుతున్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కు ఘన సన్మానం...!



**గోదావరిఖని డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):**పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, సుంకరి మహేష్, ఉప సర్పంచ్, బసినేని వినోద వార్డు సభ్యులు నీలం శ్రీనివాస్, గోసిక విజయ్, సుందిల్ల శారద, డేగ సందీప్, గోశిక రాజనర్సు, సుందిల్ల కనకతార, గుమ్మడి మల్లయ్య,ను గౌడ సంఘం అధ్యక్షుడు గురుదేవుని శ్రీనివాస్ మరియు వారి సంగం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే నా దేయంగా పనిచేస్తానని అన్నారు. ఆయన చెప్పిన వాగ్దానాలన్నీ తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీల వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం..



**గోదావరిఖని డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని ఎన్‌సీపీ కేంద్ర కార్యదర్శి బిజ్జు మోహన్ శ్రీవాత్సవ్ విమర్శించారు. బుధవారం ఎఫ్సీఐలోని ఆర్ఆర్ గార్డెన్‌లో జరిగిన ఎన్‌సీపీ తెలంగాణ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశానికి ముందుగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బీ పవర్ హౌజ్ నుంచి మెయిన్ చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో బిజ్జు మోహన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ఎన్‌సీపీని రాష్ట్రంలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ విధానాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మోలుగూరి మహేష్, శివ, నాగార్జున, మనిదిప్, చెన్నూరు నాగరాజు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, శాంతి సందేశంతో టిటిఎస్ అంతర్గాంలో క్రిస్మస్ వేడుకలు





**గోదావరిఖని డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ అంబోతు రవి కుమార్ ఆధ్వర్యం లో, క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు వరం, జైకుమార్, దాస్, ప్రసన్నకుమార్, ఇషాక్ ప్రత్యేక ప్రార్థనలు చేసి గ్రామ ప్రజలకు ఆశీర్వాదాలు అందించారు. సర్పంచ్ అంబోతు రవి కుమార్ మాట్లాడుతూ, జీసస్ క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగ భావనలను ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి నెలకొనాలంటే జీసస్ చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ వేడుకల్లో ఎంపీడీఓ తిరుపతి, డిప్యూటీ ఎంపీడీఓ కర్ణాకర్, ఎంపీవో వేణు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆదార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మల్లంపల్లి మండల కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్







**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24(పీపుల్స్ న్యూస్)**ఆదార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ సూచించారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయం లో నూతన ఆధార్ సేవా కేంద్రంను ప్రారంభించారు.ఈ సందరరేగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా మల్లంపల్లి మండల ప్రజలు ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి, బయోమెట్రిక్ అడ్రస్, మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవడానికి ములుగు జిల్లా కేంద్రం కి రావలసి వచ్చేదనీ, దీనితో ప్రజల ఇబ్బందులు గమనించి ఆధార్ సేవా కేంద్రం మంజూరు కి క ృషిచేసిన ములుగు జిల్లా కలెక్టర్ మరియు మీ సేవ కమిషనర్ కి మల్లంపల్లి ప్రజల తరఫున, ఐటీ శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. ఆధార్ సేవ కేంద్రం నిర్వాహకుడు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆధార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలకు అందించాలని ఆధార్ సంస్థ గైడ్లైన్స్ ప్రకారం సర్వీసులు అందించాలని,ఎటువంటి పొరపాటు లేకుండా దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయాలని అన్ని రకాల ఆధార్ నమోదుకు సంబంధించి ప్లే క్వీలు ఎల్లప్పుడు ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీడీవో యం డి రహీముద్దీన్ , మల్లంపల్లి సర్పంచ్ ల్యాధ శ్యామ్ రావు పంచాయతీ కార్యదర్శి పోలురాజు, తదితరులు పాల్గొన్నారు.అధిక రుసుము వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు

# గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం

### కన్నెపల్లిలో సారలమ్మ దర్శనం చేసుకున్న... మంత్రి సీతక్క









**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుదవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని కన్నెపల్లి గ్రామంలో వ ృద్ధులకు, గ్రామస్తులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దట్టమైన అడవి ప్రాంతమైన కన్నెపల్లి గ్రామంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్లు, స్వేటర్లు పంపినీ చేయడం జరుగుతుందని గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తామని గ్రామాభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తహసిల్దార్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పూజార్ల అనుమతితోనే గద్దెల తరలింపు.

### పూర్వీకుల పకృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నాం. సమ్మక్క తల్లి గోత్రం బండారి. ఆదివాసీలకు సర్వస్వం పసుపే. ఆదివాసీ గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో అంగరంగ వైభవంగా నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిషా‘పన. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క









**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**మేడారంలోనీ పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల తరలింపు పూజారుల అనుమతితోనే ప్రతిషా‘పన చేస్తున్నామని, పూర్వీకులు ఇచ్చిన ఆదేశాలతో పాటు పక ృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఎస్.ఎస్.తాడ్వాయి మండలంలోని మేడారం లో సమ్మక్క సారలమ్మ జాతర అభివ ృద్ధి పనులు చేపట్టగా భక్తులకు దర్శన సౌకర్యార్థం ఒకే వరుసలో నూతనంగా ఆదివాసీ సాంప్రాయాల ప్రకారం పూజారుల సంస్క ృతి పద్ధతిలో గద్దెల ప్రాంతంలో చేస్తున్న పునరుద్ధరణ పనులలో భాగంగా నూతన గద్దెల మీద బుదవారం ఉదయం ఆదివాసీ డోలు చప్పుళ్ళతో, సంప్రదాయ న ృత్యాలతో అంగరంగ వైభవంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిషా‘పన కార్యక్రమం చేపట్టారు.ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పెద్దల అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువు తరంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేడు మొదటి ఘట్టం ప్రారంభమైందని, అన్ని కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో గిరిజనులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పక ృతి సిద్ధాంతాన్ని ఆచరించామని ప్రతిషా‘పన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి.సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం సర్పంచ్ పిరిల భారతీ వెంకన్న, ఆదివాసి పూజారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం గ్రామ నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన కాకులమర్రి శ్రీలత









**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24( పీపుల్స్ న్యూస్):** గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వేద పండితుల ఆశీర్వచనాల నడుమ ఆమె తన పదవిని అలంక రించారు ఈ సందరరేగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ, తన పుకు సహకరించిన గ్రామ ప్రజలకు, నాయకులకు కార్యకర్తలకు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,ఏటూరు నాగారం గ్రామాన్ని మండ లంలోనే అగ్రగామిగా నిలిపేందుకు శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని ఆమె ప్రకటించారు.ముఖ్య ప్రణాళికలు గ్రామంలో పరిశుభ్రత పారిశు ద్ధ్యానికి ప్రథమ ప్రాధా న్యత.ప్రతి ఇంటికి సుర క్షితమైన త్రాగునీరు అందేలా చర్యలు. మెరు గైన డ్రైనేజీ వ్యవస్థ వీధి దీపాల ఏర్పాటు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శక పాలన.అనంతరం గ్రామంలోని పలువురు ప్రముఖులు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గ్రామ పంచాయతీ కార్య దర్శి,వార్డు మెంబర్లు మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉదయం నిద్రలేవగానే నీళ్లను తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



మన శరీరానికి నీరు చాలా అవసరం. శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరిగేలా చేయడంలో, శరీర ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో, రక్తప్రసరణను మెరుగుపరచడంలో, జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో నీరు మనకు సహాయపడుతుంది. రోజుకు కనీసం 4 నుండి 5 లీటర్ల నీటిని తప్పకుండా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే మనలో చాలా మంది ఉదయం నిద్రలేచిన తరువాత టీ, కాఫీ లను తాగుతూ ఉంటారు. వాటికి బదులుగా ఉదయం పూట నీటిని తాగడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వారు చెబుతున్నారు. ఉదయం పూట నీటిని తీసుకోవడం వల్ల జీవక్రియల వేగం పెరుగుతుంది. మన శరీర ఆరోగ్యవిషయంలో మనం గణనీయ మార్పులను చూడవచ్చని వారు అంటున్నారు. ఉదయం పూట నీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు కలుగుతుందని వారు అంటున్నారు.జీవక్రియల వేగం..రాత్రి చాలా సమయం నిద్రించడం వల్ల శరీరంలో నీటిశాతం తగ్గుతుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. కనుక ఉదయం లేవగానే నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటిశాతం పెరుగుతుంది. దీంతో శరీర విధులు సక్రమంగా జరుగుతాయి. ఉదయం నీటిని తాగడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం 30 శాతం వరకు పెరుగుతుంది. జీవక్రియల వేగం పెరగడం వల్ల క్యాలరీలు ఎక్కువగా ఖర్చు చేయబడతాయి. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. మనం నిద్రించిన తరువాత మన శరీరంలో డీటాక్సిఫికేషన్ ప్రక్రియ జరుగుతుంది. ఈ సమయంలో మన శరీరంలో వ్యర్థాలు ఎక్కువగా ఉంటాయి. ఉదయం నీటిని తాగడం వల్ల ఈ వ్యర్థాలు అన్నీ కూడా బయటకు వెళ్లిపోతాయి. అంతేకాకుండా మూత్రపిండాల పనితీరు కూడా పెరుగుతుంది.జీర్ణక్రియకు..ఇక ఉదయం నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు కదలికలు పెరుగుతాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్ధకం సమస్య తగ్గుతుంది. జీర్ణాశయం ఆరోగ్యంగా తయారవుతుంది. దీంతో మనం తీసుకునే ఆహారంలో ఉండే పోషకాలు శరీరానికి చక్కగా అందుతాయి. ఉదయం నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంటుంది. చర్మానికి రక్తప్రసరణ పెరగడం వల్ల వ్యర్థాలు తొలగి పోతాయి. చర్మానికి కావల్సిన పోషకాలు చక్కగా అందుతాయి. దీంతో చర్మం కాంతివంతంగా తయారవుతుంది. ముడతలు, మొటిమలు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. మెదడు పనితీరుకు నీరు చాలా అవసరం. డీహైడ్రేషన్ కారణంగా మెదడు అభిజ్ఞా పనితీరు తగ్గుతుంది. కనుక ఉదయం లేవగానే నీటిని తాగడం వల్ల ఏకాగ్రత, చురుకుదనం పెరుగుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. రోజంతా సానుకూలంగా ఉంటుంది.రోగ నిరోధక శక్తికి..ఉదయం పూట నీటిని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నీటిని తాగడం వల్ల శరీరంలో వ్యర్థాలు, విషాలు తొలగిపోతాయి. దీంతో రోగనిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ ల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. శరీరంలో డీహైడ్రేషన్ అలసట మానసిక మార్పులకు దారి తీస్తుంది. నీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ తగ్గి మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. నీటిని తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. నీరు సహజంగానే ఆకలిని అణచి వేస్తుంది. అతిగా, ఎక్కువగా తినే వారు భోజనానికి ముందు నీటిని తాగడం వల్ల ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. నీటిని తాగడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. శరీరానికి కావల్సిన ఆక్సిజన్, పోషకాలు చక్కగా అందుతాయి. ఈ విధంగా ఉదయం పూట నీటిని తాగడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ఉదయం పూట టీ, కాఫీలకు బదులుగా నీటిని తాగడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

## మెంతుల నీళ్లను రోజూ తాగితే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే.. తెలిస్తే వెంటనే తాగుతారు..!



మనం వంటల్లో వాడే వివిధ రకాల దినుసుల్లో మెంతులు కూడా ఒకటి. దాదాపు ఇవి ప్రతి ఒక్కరి వంట గదిలో ఉంటాయని చెప్పవచ్చు. ఇవి కొద్దిగా చేదు రుచిని కలిగి ఉంటాయి. కనుక వీటిని వంటల్లో ఉపయోగించడానికి చాలా మంది ఇష్టపడరు. చేదుగా ఉన్నప్పటికీ మెంతులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతుల్లో ఫైబర్, విటమిన్లతోపాటు ఐరన్, మెగ్నిషియం వంటి లవణాలు కూడా ఉంటాయి. మెంతులను తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరంలో వాపులు తగ్గుతాయి. అంతేకాకుండా మెంతులను నేరుగా తీసుకోవడంతోపాటు మెంతి నీటిని తాగడం వల్ల కూడా మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మెంతి నీటిని తీసుకోవడం వల్ల మనకు ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.జీర్ణశక్తి, అధిక బరువుకు..మెంతుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. మెంతుల నీటిని తాగడం వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. ఈ నీటిని తాగడం వల్ల శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. మెంతినీరు తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. శరీరంలో జీవక్రియల వేగం పెరుగుతుంది. అంతేకాకుండా శరీరంలో పేరుకుపోయిన కొవ్వు నిల్వలు కూడా తగ్గుతాయి. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. అతిగా తినేవారు మెంతి నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారికి మెంతినీరు ఎంతో సహాయపడుతుంది. మెంతినీటిని తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.షుగర్ ఉన్నవారికి.. మెంతినీటిని తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధిగ్రస్తులు మెంతి నీటిని తాగడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. డయాబెటిస్ తో పాటు ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి మెంతినీరు ఎంతో దోహదకరంగా ఉంటాయి. మెంతినీటిలో యాంటీ ఇన్ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి ఆర్థరైటిస్, ఉబ్బసం, శరీరంలో వాపులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. కనుక మెంతినీటిని ప్రతిరోజూ తీసుకునే ప్రయత్నం చేయడం వల్ల నొప్పుల నుండి ఉపశమనాన్ని పొందవచ్చు. శరీరంలో హార్మోన్ల సమస్యలను తగ్గించడంలో కూడా మెంతి నీరు మనకు సహాయపడుతుంది. ముఖ్యంగా నెలసరి ఆగిపోయే ముందు, ఆగిన తరువాత మహిళల్లో అనేక హార్మోన్ల సమస్యలు వస్తూ ఉంటాయి. అలాంటి వారు మెంతి నీటిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుంది.చర్మ ఆరోగ్యానికి..మెంతినీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ సమస్యలు రాకుండా ఉంటాయి. మొటిమల సమస్యతో బాధపడే వారు మెంతి నీటిని తాగడం వల్ల మొటిమలు తగ్గుతాయి. జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కూడా మెంతినీరు మనకు సహాయపడుతుంది. మెంతినీటిని తాగడం వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు వేగంగా పెరుగుతుంది. చుండ్రు, దురద వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. మెంతినీటిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా శరీరం ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటుంది. ఈ విధంగా మెంతినీరు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఈ నీటిని ప్రతిరోజూ తీసుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు చెబుతున్నారు. ఒకటి లేదా రెండు టీ స్పూన్ల మెంతులను ఒక గ్లాస్ నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని వడకట్టి తీసుకోవాలి. అంతేకాకుండా గ్లాస్ నీటిలో మెంతులను వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు.

# సమ్మక్క సారలమ్మ పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే..!!

### ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కొబ్బరికాయ కొట్టి జెసిబి నడిపి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోయిల్ వాడ లో జనవరి 28 నుండి, జనవరి 31 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర పనులని బుధవారం రోజు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ కోటి పది లక్షలతో సమ్మక్క సారలమ్మ పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. పోయిన ఏడాది కంటే ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. అలాగే 20 రోజుల్లో పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. కొబ్బరికాయ కొట్టి జెసిబి స్వయంగా ఎమ్మెల్యే నడిపి పనులు ప్రారంభించారు. వచ్చే భక్తులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఎండోమెంట్ ఈవో , గోయిల్ వాడ సమ్మక్క సారలమ్మ చైర్మన్ చైర్మన్ శంకర్ రెడ్డి లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవో రాజ్ కుమార్, సమ్మక్క సారలమ్మ చైర్మన్ శంకర్ రెడ్డి, తిరుపతి నాయక్, కుర్ర నూకరాజు, కుర్ర శీను, కుర్ర సన్నీ, కుర్ర రిషి, హనుమాన్ రెడ్డి, పూదర సత్తయ్య గౌడ్, గజ్జల నాగరాజు, వల్లెపు






స్వామి, మహారాజ్, చింతల ప్రసన్న, అక్షయ్, సర్పంచులు జాడి లోకేష్, రాజమౌళి, సాయికుమార్, రవి నాయక్, స్రవంతి సుధాకర్, జ్యోతి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గం కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..!!







### శంకర్ రెడ్డి, కుర్రనుకరాజు ,తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది చేరిక కుర్ర క్రిష్ణ వేణి ఆధ్వర్యంలో 50 మంది మహిళలు చేరిక పార్టీలోకి ఆహ్వానించి కండువతో సన్మానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**గోదావరిఖని డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై అంతర్గం శంకర్ రెడ్డి, తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో సుమారు 150 మందితో ఎమ్మెల్యే సమక్షంలో భారీ చేరికలు జరిగాయి. అలాగే మహిళలు మహిళా నాయకురాలు, సుమారు 70 మంది మహిళలు , లంబాడి తండ నుండి 20 మంది యువకులు, కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా రావడం జరిగింది. వారు మాట్లాడుతూ, రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో పనిచేసి పార్టీ బలోపేతానికి సహకరిస్తామని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ చైర్మన్ శంకర్ రెడ్డి, తిరుపతి నాయక్, కుర్ర నూకరాజు, కుర్ర శీను, హనుమాన్ రెడ్డి, ఘంటసాల నాగరాజు, మడ్డి తిరుపతి, పూదర సత్తయ్య గౌడ్, గజ్జల నాగరాజు, వల్లెపు స్వామి, మహారాజ్, చింతల ప్రసన్న, అక్షయ్, సర్పంచులు జాడి లోకేష్, రాజమౌళి, సాయికుమార్, రవి నాయక్, స్రవంతి సుధాకర్, జ్యోతి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండానికి ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలి..!!

### అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ





**గోదావరిఖని డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):**స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ - 2025 మార్గదర్శ కాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నివాస ప్రాంతాల్లో కనీసం రోజుకు ఒక సారి , వ్యాపార ప్రాంతాల్లో రెండు సార్లు ఊడ్చి శుభ్రం చేయాలని అన్నారు. అలాగే తడి చెత్త ,పొడి చెత్త వేర్వేరుగా వేయడానికి రెండు బిన్లు , వాణిజ్య ప్రాంతాల్లోనైతే ప్రమాదకార చెత్త కొరకు మూడవ బిన్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. డివిజన్ వారీ సానిటేషన్ ప్లాన్ , రూట్ మ్యాప్తో పాటు సిటీ సానిటేషన్ ప్లాన్ కూడా రూపొందించాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో నిర్దేశించిన 12,500 మార్కుల్లో మెజారిటీ మార్కులు అనగా 10, 500 మార్కులు సర్వీస్ లెవెల్ ప్రోగ్రెస్ కే కేటాయించినందున సేవా లోపాలు తలెత్తకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు . ఇంటి వద్దనే తడి చెత్త , పొడి చెత్త వేరు చేయడం తో పాటు సేకరించిన చెత్తను రీ సైకిలింగ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , డి ఇ లు శాంతి స్వరూప్ , షాభాజ్ , ఎ ఇ లు జమీల్ , మీర్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ , వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లు , జవాన్లు పాల్గొన్నారు

# ప్రాణాంతక రోగాలను దరిచేరనివ్వని రోజువారీ ఆహార పదార్థాలు

సరైన ఆహారం తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం, ఫ్యాటీ లివర్, హార్మోన్ల అసమతుల్యత, జన్యుమార్పుల వంటి క్యాన్సర్కు దారితీసే కారకాలను నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆయా కూరగాయాలు, ఆహార పదార్థాలు శరీరంలో వివిధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో తోడ్పడతాయి. ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల క్యాన్సర్ కణితులు ఏర్పడటాన్ని సమర్థవంతంగా నిరోధించవచ్చు.తగినంత నీరు తాగడం, సరైన నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించడం – ఈ నాలుగు అంశాలు శరీరంలో మంటను తగ్గించి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. పౌష్టికాహారంలో బ్రోకలీ ఒకటి. దీనిలో ఉండే సల్ఫోరాఫేన్ కు క్యాన్సర్ నిరోధక గుణాలున్నాయి. శరీరంలోని విషపూరిత పదార్థాలను తగ్గించడం, కడుపులో తలెత్తే మంటను నియంత్రించి, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవడంలో ఇది ఉపయోగపడుతుంది.వెల్లుల్లిని కూడా బలమైన క్యాన్సర్ నిరోధక లక్షణాలున్న ఆహారంగా పరిగణిస్తారు. ఇందులో ఉండే అలిసిన్ శరీరం నుండి విష పదార్థాలను తొలగించడానికి, కణాలను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి వివిధ రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని అనేక అధ్యయనాలు చూపించాయి. ప్రత్యేకించి మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో వెల్లుల్లి తోడ్పడుతుందని అధ్యయన నివేదికలు పేర్కొన్నాయి. రోజుకు 2-3 వెల్లుల్లి రెబ్బలను చిన్న ముక్కలుగా కట్ చేసి, ఖాళీ కడుపుతో నమలడం లేదా వంటల్లో ఉపయోగించడం మంచిది. క్యారెట్లలో బీటా-కెరోటిన్, కెరోటినాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. శరీరంలో మంటకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో తోడ్పడతాయి. క్యారెట్లను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఊపిరితిత్తులు, కడుపు, ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు కనుగొన్నాయి.బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీలు వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ పుష్కలంగా ఉంటాయి. టమోటాలు లైకోపీన్ను అందిస్తాయి. ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పసుపు దాని శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, ట్యూమర్ నిరోధక చర్యలకు ప్రసిద్ధి చెందిన కర్కుమిన్ను కలిగి ఉంటుంది. క్యాటెచిన్లతో నిండిన గ్రీన్ టీ, క్యాన్సర్ కణాల వ్యాప్తిని నెమ్మదిస్తుంది. వాల్నట్లు, బాదంపప్పులు మంచి కొవ్వులను అందిస్తాయి. వేయించిన ఆహారాలకు దూరంగా ఉండాలి. వాటిలో ట్రాన్స్ ఫ్యాట్స్, హైడ్రోజనేటెడ్ ఆయిల్స్ ఉండి, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. వేయించే క్రమంలో ఉత్పత్తి అయ్యే అక్రిలామైడ్, క్యాన్సర్ కారకంగా పరిగణించబడుతుంది. ఆలూ చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు ఆరోగ్యానికి హానికరం. అవి క్యాన్సర్ ప్రమాదాన్ని మరింత పెంచుతాయి.

# ఇది చెత్త కాదు మాకు మృత్యు మంటలు...!!

## వేస్టేజ్ మంటలతో మల్యాలపల్లి ఉక్కిరి బిక్కిరి.. రోజూ విషవాయువులు పీల్చుకుంటూ బతకాలా? గ్రామస్తుల ఆవేదన



**గోదావరిఖని డిసెంబర్ 24 (పీపుల్స్ న్యూస్):**మల్యాలపల్లి గ్రామం పక్కనే, ప్రజలు నివసించే ఇళ్లకు అతి సమీపంలో రాజీవ్ రహదారి వెంబడి మున్సిపల్ వేస్టేజ్ చెత్తాచెదారాన్ని డంప్ చేయడం స్థానికుల్లో తీవ్ర భయాందోళనకు దారి తీస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మల్యాలపల్లి సమీపంలో కొనసాగుతున్న ఈ డంపింగ్ కారణంగా గ్రామ ప్రజల జీవితం నరకప్రాయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డంపింగ్ యార్డ్ నుంచి రోజురోజుకీ పెరుగుతున్న ఈగలు, దోమలు ఇళ్లలోకి చొరబడుతుండటంతో చిన్నపిల్లలు జ్వరాలు, దగ్గు, చర్మవ్యాధులతో బాధపడుతున్నారు. మహిళలు, వృద్ధులు ఇంట్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు చెత్తను తరచూ కాల్చడం వల్ల ప్లాస్టిక్ కాలిన భయంకరమైన దుర్వాసనతో కూడిన విషపూరిత పొగ పరిసర ప్రాంతమంతా కమ్మేస్తోంది. ఈ పొగను పీల్చలేక ప్రజలు కిటికీలు, తలుపులు మూసుకుని జీవించాల్సిన దుస్థితి ఏర్పడింది.ప్రత్యేకంగా గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళ పొగ మరింతగా వ్యాపించడంతో నిద్ర లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. "ఇది చెత్త కాదు%ొ% మాకు మృత్యు మంటలు. రోజూ విషవాయువు పీల్చుకుంటూ బతకాలా?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

### మల్యాల పల్లి గ్రామస్థుడు తగురం కరుణాకర్ మాట్లాడుతూ,



'మా ఇళ్లకు అతి దగ్గరగా చెత్త డంపింగ్ చేయడం అన్యాయం. మా పిల్లలు అనారోగ్యంతో ఆసు పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుంది ఆ వేస్ట్ ప్లాస్టిక్ కాల్చిన వ్వుడు దుర్వాసన కూడిన పొగ రావడంతో ఇంట్లో ఉండలేని పరిస్థితి అలాగే బయట కూడా ఉండలేని పరిస్థితి మా పరిస్థితిని అర్థం చేసుకొని అధి కారులు వెంటనే చర్యలు తీసు కోవాలని కోరు తున్నాను.

### ముప్కే సంతోష్ యాదవ్ మాట్లాడుతూ,



'రోజూ విషపూరిత పొగ పీల్చుకుంటూ జీవించాల్సి వస్తోంది. రాత్రిళ్లు నిద్ర కూడా రావడం లేదు. అధికారులు వచ్చి ఒకసారి ఈ పరిస్థితిని చూస్తే ప్రజల బాధ అర్థమవుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాల్లో చెత్త డంపింగ్ చేయడం, కాల్చడం పర్యావరణ కాలుష్య నియంత్రణ చట్టాలకు విరుద్ధమని నిపుణులు చెబుతున్నారు. ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరిసు న్నారు. ఈ పరిస్థితిపై మున్సిపల్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ తక్షణమే స్పందించి మల్యాలపల్లి పక్కన జరుగుతున్న మున్సిపల్ వేస్టేజ్ డంపింగ్‌ను వెంటనే నిలిపి వేయాలని,గ్రామప్రజల ప్రాణాలు,ఆరోగ్యం కాపాడాలనిమల్యాలపల్లి గ్రామస్తులు కోరుతున్నారు

### మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్ మాట్లాడుతూ,"



నివాస ప్రాంతాల్లో చెత్తను డంప్ చేయడం, కాల్చడం ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు–2016కు పూర్తిగా విరుద్ధం. ఇది స్పష్టమైన పర్యావరణ నేరం. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.







# దిగొచ్చిన యూనస్ సర్కార్ దీపూదాస్ హంతకులపై చర్యలకు హామీ

ఢాకా: బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ పై మూకదాడి చేసి పాశవికంగా హత్య చేసిన ఘటనను ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం ఖండించింది. ఈ పాశవిక హత్యకు మహమ్మద్ యూనస్ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, ఇందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి బాధితులకు న్యాయం చేస్తుందని మీ ఇచ్చింది. దీపూదాస్ కుటుంబ సభ్యులను విద్యాశాఖ సలహాదారు సీఆర్ అబ్రార్ కలుసుకుని ప్రభుత్వం తరఫున సంతాపం తెలియజేశారు. బంగ్లాదేశ్ సమాజంలో హింసకు తావులేని, దీపూదాస్ హత్యా ఘటన తమను దిగ్భ్రాంతికి గురి చేసిందని మీడియాతో మాట్లాడుతూ అబ్రార్ తెలిపారు. ఆరోపణలు, వదంతులు, భిన్నమైన విశ్వాసాలు హింసకు కారణం కారాదని అన్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని చెప్పారు. చట్టాన్ని పరిరక్షించేందుకు తాత్కాలిక ప్రభుత్వం కట్టుబడి ఉందని, నేరాలన్నింటి పైనా సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం జరిపిస్తామని హామీ ఇచ్చారు. దైవదూషణకు పాల్పడ్డాడనే



ఆరోపణతో దీపూ చంద్ర దాస్‌పై కొందరు ఛాందసవాదులు గత వారంలో మూకదాడి చేసి, చెట్టుకు ఉరివేసి చంపారు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపై విసిరేసి పెట్రోలుతో తగులబెట్టారు. ఈ అమానుష ఘటనపై అటు బంగ్లాలోనూ, ఇటు భారత్‌లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, హైదరాబాద్, మధ్యప్రదేశ్, అగర్తలా సహా పలు ప్రాంతాల్లో హిందూ సంస్థలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. బంగ్లాలో షేక్ హసీనా ప్రభుత్వం గత ఏడాది కుప్పకూలడానికి దారితీసిన విద్యార్థి ఉద్యమానికి నాయకుడైన షరీఫ్ ఉస్మాన్ బిన్ హాదీపై డిసెంబర్ 12 కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హాదీ సింగపూర్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. దీంతో బంగ్లాదేశ్ అల్లర్లతో అట్టుడికింది. ఈ క్రమంలోనే హిందూ యువకుడు దీపూదాస్ పాశవిక హత్య మరింత ఉద్రిక్తతలకు దారితీసింది.

# బంగ్లాదేశ్‌లో చల్లారని హింస హిందూ ఇళ్లను తగలబెట్టిన దుండగులు

బంగ్లాదేశ్ : బంగ్లాదేశ్‌లో హిందువులపై వేధింపులు ఆగకుండా కొనసాగుతున్నాయి. బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ చిట్టగాంగ్‌లో అనేక హిందూ ఇళ్లను తగులబెట్టడాన్ని చూపించే వీడియోను విడుదల చేశారు. మంగళవారం (డిసెంబర్ 23) జరిగిన ఈ ఘటనలో ఆస్తి నష్టం తోపాటు కుటుంబంలోని పెంపుడు జంతువులు మరణించాయి. ఇంట్లోని కుటుంబ సభ్యులు రెప్పపాటులో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటనలో బాధితులను జయంతి సంఘ, బాబు శుకుశీల్‌గా గుర్తించారు. సంఘటన జరిగిన సమయంలో కుటుంబం వారి ఇంటి లోపల ఉంది. అన్ని తలుపులు మూసి ఉండటంతో కుటుంబం కంచెను చీల్చుకుని మంటల నుండి తప్పించుకోవలసి వచ్చిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. గుర్తు తెలియని వ్యక్తులపై



కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కానీ ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. అగ్నిప్రమాదంలో ఏడేళ్ల బాలిక సజీవ దహనం ఇదిలావుంటే, డిసెంబర్ 19వ తేదీ రాత్రి, కొంతమంది దుండగులు లక్ష్మీపూర్ సదర్‌లోని ఒక ఇంటికి బయటి నుండి తాళం వేసి, దానిపై పెట్రోల్ పోసి, నిప్పంటించారు. ఈ మంటల్లో 7 ఏళ్ల బాలిక సజీవ దహనం కావడంతో మరణించగా, మరో ముగ్గురు తీవ్రంగా కాలిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ సంఘటన తెల్లవారుజామున 1 గంటల ప్రాంతంలో జరిగింది. 7 ఏళ్ల బాలిక అక్కడికక్కడే మరణించింది. దీపును హత్య చేసి సజీవ దహనంచిసెంబర్ 18న, ఢాకా సమీపంలోని భలుకాలో హిందూ యువకుడు దీపు చంద్రను కొట్టి చంపారు. దాడి చేసిన తర్వాత అతన్ని చెట్టు వేలాదీసి సజీవ దహనం చేశారు. దీపు ఒక వస్త్ర కర్మాగారంలో పనిచేసేవాడు. దీపు ఫేస్‌బుక్‌లో మతపరమైన భావాలను దెబ్బతీసే వ్యాఖ్యలను పోస్ట్ చేశాడని ఆరోపించారు. కానీ దర్యాప్తులో అలాంటి వ్యాఖ్యలకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఫ్యాక్టరీలో పని విషయంలో జరిగిన వివాదం ఫలితంగా ఈ హత్య జరిగింది.

# ఎన్నికల విఘాతానికే హాదీ హత్య యూనస్ సర్కార్‌పై సంచలన ఆరోపణ


ఢాకా: బంగ్లాదేశ్ విద్యార్థి నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ ఇటీవల ఢాకాలో జరిగిన కాల్పుల్లో తీవ్రంగా గాయపడి సింగపూర్‌లో చికిత్స పొందుతూ కన్నుమూయడం దేశ రాజకీయాలను కుదిపేస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పార్లమెంటు ఎన్నికలు జరగాల్సి ఉండటం, ఆయన ఎన్నికల ప్రచారంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకోవడం ఎన్నికల వేడిని మరింత పెంచింది. హాదీ హత్యా ఘటనపై ఆయన సోదరుడు షరీఫ్ ఒమర్ హాదీ బుధవారంనాడు తొలిసారిగా స్పందించారు. బంగ్లా తాత్కాలిక యూనస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఫిబ్రవరిలో జరగాల్సిన ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించేందుకే యూనస్ ప్రభుత్వంలోని ఒక వర్గం తన సోదరుడి హత్యకు కుట్ర చేసిందని ఆరోపించారు. ఇందుకు బాధ్యత వహించాల్సింది యూనస్ సర్కారేనని అన్నారు. మాజీ ప్రధాని షేక్ హసీనాను గత ఏడాది గద్దె దించడానికి కారణానికి విద్యార్థి ఉద్యమం నుంచి ఏర్పడిన సంస్కృతిక సంస్థ ఇంక్విలాబ్ మంచోకు షరీఫ్ ఉస్మాన్ హాదీ ప్రతినిధిగా ఉన్నారు. డిసెంబర్ 12న ఎన్నికల ప్రచారంలో ఉండగా అతనిపై ఢాకాలో కాల్పులు జరిగాయి. తీవ్రంగా



గాయపడిన హాదీని సింగపూర్ తరలించగా చికిత్స పొందుతూ డిసెంబర్ 18న కన్నుమూశారు. హాదీ హత్యతో బంగ్లావ్యాప్తంగా అల్లర్లు చెలరేగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, వార్తాసంస్థలు, సాంస్కృతిక సంస్థలపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. మీరూ బంగ్లా వదలి పారిపోవాల్సి వస్తుందిహాదీ హత్యపై ఢాకాలో బుధవారంనాడు జరిగిన నిరసన ప్రదర్శనలో షరీఫ్ ఒమర్ మాట్లాడుతూ, యూనస్ ప్రభుత్వమే హాదీని చంపించిందని, ఇప్పుడు దీన్ని ఒక అంశంగా మలుచుకుని ఎన్నికల ప్రక్రియను పట్టాలపైనుంచి తప్పించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల వాతావరణానికి ఎలాంటి విఘాతం కలుగకుండా హాదీ హత్యపై శీఘ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'ప్రభుత్వం నుంచి ఈ దిశగా ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. హాదీ హత్యకు తగిన న్యాయం జరగకపోతే మీరు కూడా ఒక రోజు బంగ్లాదేశ్ విడిచి పారిపోవాల్సి వస్తుంది' అని యూనస్‌ను షరీఫ్ ఒమర్ హెచ్చరించారు. గత ఏడాది పెద్దఎత్తున విద్యార్థి ఉద్యమం కుదిపేయడంతో ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయిన విషయం విదితమే.

# ఢిల్లీలో మూడు రోజులు ఉంటే అలర్జీలు వచ్చాయి

దేశంలో అత్యంత కాలుష్య నగరాల్లో దేశరాజధాని ఢిల్లీ మొదటి స్థానంలో ఉంటుంది. అక్కడ ఏటా శీతాకాలం సమయంలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరస్థాయిలో ఉంటాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మూడు రోజులు ఢిల్లీలో ఉంటే.. కాలుష్యం కారణంగా అలర్జీలు వచ్చాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొని మాట్లాడారు. ఢిల్లీలో తీవ్ర కాలుష్యానికి 40 శాతం రవాణా రంగమే కారణమని అంగీకరించారు. 'నేను రవాణా శాఖ మంత్రిని. 40 శాతం కాలుష్యానికి రవాణా రంగమే కారణం' అని తెలిపారు. 'ఇది ఎలాంటి జాతీయవాదం..? శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కాలుష్యం పెరుగుతోంది. శిలాజ ఇంధన వినియోగాన్ని మనం తగ్గించలేమా..? సున్నా కాలుష్యానికి దారితీసే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ శక్తితో నడిచే వాహనా



లను మనం ఎందుకు ప్రోత్సహించలేము..?' అని నితిన్ గడ్కరీ ప్రశ్నించారు. శిలాజ ఇంధనాల్ని దిగుమతి చేసుకోవడానికి ఏటా రూ.22 లక్షల కోట్ల ఖర్చు అవుతోందని.. ఇది ఆర్థిక భారమని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్, హైడ్రోజన్ వాహనాల వైపు మళ్లాలని సూచించారు. ఢిల్లీలో నేను ఉండలేను. కాగా, ఢిల్లీ కాలుష్యంపై గడ్కరీ గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. తాను రాజధాని నగరంలో రెండు లేదా మూడు రోజులకంటే ఎక్కువ ఉండలేనని అన్నారు. ఢిల్లీకి వస్తే.. ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అనే ఉంటుందని వ్యాఖ్యానించారు. 'నేను ఢిల్లీలో రెండు లేదా మూడు రోజులు మాత్రమే ఉండగలను. అంతకుమించి ఉండటం నావల్ల కాదు. ఢిల్లీలో అడుగుపెట్టగానే ఎప్పుడు వెళ్లిపోదామా అనే ఉంటుంది. అందుకే నేను వచ్చేటప్పుడే రిటర్న్ టికెట్ కూడా బుక్ చేసుకుంటాను. ప్రజలు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలి. ఢిల్లీలో కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయం తగ్గిపోతోంది. వాహనాలకు వినియోగించే శిలాజ ఇంధనాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలందరి ప్రధాన బాధ్యత' అని అన్నారు.

# ఎల్వీఎం3-ఎం6 మిషన్ విజయవంతం

# కక్ష్యలోకి బ్లూబర్డ్ బ్లాక్-2 శాటిలైట్

శ్రీహరికోట: కమర్షియల్ మిషన్‌ను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది. ఇవాళ ఉదయం అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూబర్డ్ బ్లాక్-2(%దీళీబవదీఅతీం దీళీశీఉ%-2)ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ఎల్వీఎం3-ఎం6 భారీ రాకెట్ ద్వారా ఆ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. 24 గంటల కౌంట్‌డౌన్ ముగియగానే ఇవాళ ఉదయం ఉదయం 8.55 నిమిషాలకు ఎల్వీఎం3 రాకెట్ దూసుకెళ్లింది. ఆ రాకెట్ సుమారు 43.5 మీటర్ల పొడుగు ఉన్నది. దానికి ఎస్200 సాలిడ్ బూస్టర్లు ఉన్నాయి. శ్రీహరికోటలోని రెండోవ లాంచ్ ప్యాడ్ నుంచి దీన్ని ప్రయోగించారు. అంతరిక్ష కేంద్రం నుంచి ఎగిరిన సుమారు 15 నిమిషాల తర్వాత శాటిలైట్ విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. సుమారు 520 కిలోమీటర్ల ఎత్తులో ఆ కక్ష్య ఉన్నట్లు ఇస్రో చెప్పింది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎస్ఐఎల్), అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్‌మొబైల్ మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా బ్లూబర్డ్ శాటిలైట్‌ను ప్రయోగించారు. లో ఎర్త్ ఆర్బిట్‌లో బ్లూబర్డ్ శాటిలైట్ విహరించనున్నది. మొబైల్ సర్వీసుల అందించేందుకు ఈ శాటిలైట్‌ను ప్రయోగించారు. 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, టెక్స్టింగ్, స్ట్రీమింగ్, డేటా ఎప్పుడైనా, ఎక్కడైనా ఈ శాటిలైట్ ద్వారా అందించనున్నారు. లో ఎర్త్ ఆర్బిట్‌లో మోహరించిన అతిపెద్ద కమర్షియల్ కమ్యూనికేషన్ శాటిలైట్‌గా



దీన్ని గుర్తిస్తున్నారు. విజయవంతంగా శాటిలైట్ పరీక్ష చేపట్టిన ఇస్రో బృందంపై కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసలు కురిపించారు. రాకెట్ నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లిన కేవలం 15 నిమిషాల్లోనే, మూడు దశలను విజయవంతంగా పూర్తి చేసుకుని ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చింది. సుమారు 6,100 కిలోల బరువున్న ఈ భారీ ఉపగ్రహాన్ని మోసుకెళ్లడం ద్వారా, ఇస్రో తన రాకెట్ సామర్థ్యాన్ని ప్రపంచానికి మరోసారి చాటిచెప్పింది. అమెరికాకు చెందిన ప్రయోగం విజయవంతం కావడంతో శ్రీహరికోటలో పండుగ వాతావరణం నెలకొంది. శాస్త్రవేత్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వాణిజ్యపరంగా అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించి, ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించడంలో ఇస్రో సఫలీకృతమైంది. స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన ఈ ఉపగ్రహం సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది: హై-స్పీడ్ కనెక్టివిటీ: ఇది నేరుగా మొబైల్ ఫోన్లకు స్పేస్ బేస్డ్ సెల్యులార్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది. సేవలు: మారుమూల ప్రాంతాల్లో సైతం అంతరాయం లేని వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మెసేజింగ్ మరియు డేటా సేవలను పొందవచ్చు. బహుళ ప్రయోజనాలు: వాణిజ్య అవసరాలతో పాటు ప్రభుత్వ అనుబంధ అప్లికేషన్లకు కూడా ఇది మద్దతు ఇచ్చేలా డిజైన్ చేయబడింది. భారీ ఉపగ్రహాలను కచ్చితత్వంతో కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో ఇస్రోకు సాటిలేదని ఈ ప్రయోగం మరోసారి నిరూపించింది. ప్రధాని మోదీ విజన్‌ను సాకారం చేస్తున్నారని ఇస్రోను మెచ్చుకున్నారు. ఒక విజయం తర్వాత మరో విజయాన్ని నమోదు చేస్తూ అంతరిక్ష టెక్నాలజీ రంగంలో భారత సామర్థ్యాన్ని చాటుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# ముంబయి మేయర్ పీఠం మాదే- 20 ఏళ్ల తర్వాత ఏకమైన ఠాక్రే సోదరులు

మహారాష్ట్ర : రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. ముంబయిలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఉద్ధవ్-రాజ్‌ఠాక్రేలు జనవరి 15న జరిగే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని అధికారికంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక రాజధాని






ముంబయి మేయర్ పదవి తమదేనని శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రేలు ధీమా వ్యక్తంచేశారు. అదే రోజు జరిగే నాశిక్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం ఇప్పటికే రెండు పార్టీల మధ్య స్థానాల సర్దుబాటు చర్చలు పూర్తయ్యాయని 20 ఏళ్ల తర్వాత ఒక్కటైన ఠాక్రే సోదరులు ప్రకటించారు. త్వరలో ముంబయికి తమ పార్టీల నుంచి మరాఠీ మేయర్ రాబోతున్నారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇచ్చిన బటేంగే తో కటేంగే నినాదాన్ని జపించిన ఉద్ధవ్‌ఠాక్రే, ఐక్యత లోపిస్తే పరిస్థితి వినాశకరంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. శిండే-శివసేన-బీజేపీలతో అసంతృప్తిగా ఉన్న నేతలంతా తిరిగి తమ పార్టీల్లో చేరాలని రాజ్‌ఠాక్రే పిలుపునిచ్చారు. 2005లో శివసేన అధినేత బాల్‌ఠాక్రే బతికి ఉన్నప్పుడు ఉద్ధవ్, రాజ్‌లు విడిపోయారు. శివసేన నుంచి బయటికి వచ్చిన రాజ్ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేనను స్థాపించారు. 20 ఏళ్ల తర్వాత మళ్లీ వారిద్దరు ఒక్కటవడం మహారాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది

# హిందువులు కనీసం నలుగురు పిల్లలను కనాలి అప్పుడే వారి కుట్రలను తిప్పికొట్టగలం



బీజేపీ నేత, అమరావతి మాజీ ఎంపీ నవనీత్ రాణా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిందువులు కనీసం ముగ్గురు లేదా నలుగురు పిల్లలకు జన్మనివ్వాలని సూచించారు. ఎక్కువ మంది పిల్లలను కని హిందుస్థాన్‌ను పాకిస్థాన్‌గా మార్చాలని చూస్తున్న కొంతమంది కుట్రలను తిప్పికొట్టాలని ఆమె అన్నారు. "హిందువులందరికీ నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. కొంతమంది బహిరంగంగానే నాకు నలుగురు భార్యలు, 19 మంది పిల్లలు ఉన్నారని చెబుతున్నారు. మనం కూడా కనీసం ముగ్గురు లేదా నలుగురు పిల్లలకు జన్మనివ్వాలి. ఆయన మౌలానా లేదా మరెవరో నాకు తెలియదు. కానీ, అతడు నాకు నలుగురు భార్యలు, 19 మంది పిల్లలు ఉన్నారని చెప్పాడు. వారు అధిక సంఖ్యలో పిల్లల్ని కని హిందుస్థాన్‌ను పాకిస్థాన్‌గా మార్చాలని చూస్తున్నారు. ఇలాంటి సమయంలో మరి మనమెందుకు ఒకే పిల్లాడికే పరిమితమవ్వాలి. మనం కూడా ముగ్గురు లేదా నలుగురు పిల్లలను కనాలి" అని అన్నారు.

# ఎయిర్ ప్యూరిఫయర్‌పై జీఎస్టీ తగ్గించండి



న్యూఢిల్లీ: ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం ఉన్న విషయం తెలిసిందే. అయితే ఎయిర్ ప్యూరిఫయర్‌లపై జీఎస్టీ తగ్గించకపోవడం పట్ల ఢిల్లీ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. వాయు నాణ్యతను దృష్టిలో పెట్టుకుని, దానిని ఎమర్జెన్సీగా భావించి ఎయిర్ ప్యూరిఫయర్లపై పన్నులు తగ్గించాలని కోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావు గేదెలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు చేపట్టింది. ఎయిర్ ప్యూరిఫయర్లను మెడికల్ డివైజ్‌లుగా భావించి, వాటిపై ఉన్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి చేర్చాలని కోర్టులో పిల్ వేశారు. అయితే ఈ అంశంలో ఏమీ చేయలేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి కావాలని, కానీ అధికారులు నాణ్యమైన గాలిని అందివ్వలేకపోతున్నట్లు ధర్మాసనం పేర్కొన్నది. ప్రతి రోజు మనిషి సగటున 21వేల సార్లు శ్వాస పీల్చుకుంటారని అంటే అన్ని సార్లు వాయువు పీలిస్తే దాని వల్ల ఎంత హాని జరుగుతుందో అంచనా వేసుకోవాలన్నారు. కపిల్ మదన్ అనే వ్యక్తి ఈ పిటీషన్ వేశారు. తీవ్ర సంక్షోభం వేళ ఎయిర్ ప్యూరిఫయర్లను లగ్జరీ ఐటమ్‌లుగా భావించవద్దు అన్నారు.

# రూ.12,015 కోట్లతో ఢిల్లీ మెట్రో విస్తరణ

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ మెట్రో ఫేజ్ 5(ఏ) విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.12,015 కోట్లు కేటాయించారు. 13 కొత్త స్టేషన్లను కలుపుతూ 16 కిలోమీటర్ల మేరకు ఈ విస్తరణ పనులు చేపడతారు. దీంతో రాజధాని మార్గాల్లో ఈ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ 400 కిలోమీటర్ల మార్క్‌ను చేరనుంది. ఫేజ్ 5



(ఏ)లో భాగంగా 16 కిలోమీటర్ల మేర 3 నూతన కారిడార్లను ఢిల్లీ మెట్రో కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) నిర్మించనున్నట్లు కేబినెట్ సమావేశానంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. ఢిల్లీ మెట్రో చరిత్రలో ఇదొక మైలురాయని చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 33,000 టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించవచ్చని, రాబోయే మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఢిల్లీ మెట్రో ఆపరేషనల్ లెంగ్త్ 400 కిలోమీటర్లను అధిగమిస్తుందని, ప్రపంచంలోనే అతి పెద్ద అర్బన్ రైల్ నెట్‌వర్క్‌గా నిలుస్తుందని వివరించారు.

# సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి !

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది. చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక,



ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన



నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటేరేపటి మనతరం అంతం కావడం ఖాయం.

## హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

### దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్

**వాషింగ్టన్,డిసెంబర్24:** హెచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు. విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు. హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం




వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. జస్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు. చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు. హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.



## అమెరికా నార్త్‌కరోలినాలో కూలిన వ్యాపార జెట్

### విమానంలోని ఏడురుగు దుర్మరణం

**న్యూయార్క్,డిసెంబర్24:** అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రంలో ఒక వ్యాపార జెట్ కూలిపోయి, విమానంలో ఉన్న ఏడుగురు మరణించారు. నాస్కర్ బృందాలు మరియు ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఉపయోగించే నార్త్ కరోలినాలోని ప్రాంతీయ విమానాశ్రయంలో ఈ ప్రమాదం జరిగింది. రిటైర్డ్ నాస్కర్ డ్రైవర్ గ్రెగ్ బిఫిల్, అతని కుటుంబంతో సహా విమానంలో ఏడుగురు వ్యక్తులు ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రమాదం తర్వాత విమానం పేలి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం గ్రెగ్ బిఫిల్ నడుపుతున్న కంపెనీకి రిజిస్టర్ చేయబడిన సెస్నా అ550 విమానం షార్లెట్‌కు ఉత్తరాన 72 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్టేట్స్‌విల్లే ప్రాంతీయ విమానాశ్రయం నుండి బయలుదేరింది. కానీ ల్యాండ్ చేయడానికి ప్రయత్నిస్తుండగా కూలిపోయిందని నార్త్ కరోలినా హైవే పెట్రోల్ తెలిపింది. ప్రమాదం జరిగిన సమయంలో చినుకులు, మేఘావృతమైన వాతావరణం ఉందని ంఇఇబీచిIజీబిరIస వాతావరణ సంస్థ నివేదించింది. ఈ్గ÷తిణరబింలిజీసI.ఇనీప పోస్ట్ చేసిన ట్రాకింగ్ డేటా ప్రకారం, విమానం ఉదయం 10 గంటల తర్వాత విమానాశ్రయం నుండి బయలుదేరింది, కానీ తిరిగి ల్యాండ్ అయ్యే ప్రయత్నంలో కూలిపోయి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంపై జాతీయ రవాణా భద్రతా బోర్డు ,ఎఫ్ఎ దర్యాప్తు ప్రారంభించాయి.

## మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

### గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
### సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ
### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు

**ములుగు,డిసెంబర్24:** మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువు దీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45



గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఈ సారిగా నూతనంగా నిర్మించిన గద్దెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్దదెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవింద రాజు గ్దదెలను సమ్మక్క-సారలమ్మ గ్దదెలు ఉండే వరుస లోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గ్దదెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

# వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు విరాళం అందించిన కాలువ సన్నన్న...



**రాయదుర్గం డిసెంబర్ 24:** నియోజకవర్గంలోని కనేకల్ మండల పరిధిలో ఉన్న గోపులాపురం గ్రామంలో వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని గ్రామస్తులు కోరడంతో గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలవ సన్నన్న, కేపీ దొడ్డి బోయ నాగరాజులు తమ వంతు విరాళాన్ని అందించారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోపులాపురం గ్రామానికి చెందిన వాల్మీకి సోదరులు కాలవ సన్నన్నను కలిసి వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరగా అందుకు స్పందించిన కాలువ సన్న అన్న తమ వంతు సహాయంగా రూ. 10000 విరాళంగా అందజేశారు. అలాగే కీపి దొడ్డి గ్రామానికి చెందిన బోయ నాగరాజు తన వంతు సహాయంగా రూ. 10,000 విరాళం ను ఆ గ్రామస్తులకు అందించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరగా తమ వంతు సహాయంగా వారు విరాళాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపులాపురం గ్రామస్తులు, దొడగట్ట రామాంజనేయులు, 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు, తదిత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో పుట్లూరు మండల ఎం పిడిఓ కు వినతి పత్రం





**అనంతపురం :** పుట్లూరు మండలం లో ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పిస్తున్నాము ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సూరి ఎంపీడీవో కు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టిన జి రామ్ జి పేరు తొలగించాలని యధావిధిగా మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలని కోరుతూ అదేవిధంగా సంవత్సరానికి200 రోజులు పని దినాలు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని పాత పెండింగ్ బిల్లులు ఇవ్వాలని రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం పుట్లూరు మండల కమిటీ డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి పెద్దయ్య రైతు సంఘం నాయకులు శివారెడ్డి భాస్కర్ రెడ్డి కెవిఎస్ నాగభూషణ్ టి ఆదినారాయణ హరీష్ రాము ఓబులేసు శివ ప్రసాదు కుళ్లాయప్ప జె పెద్దయ్య కూలీలు తదితరులు పాల్గొన్నారు

# రెవపాస్టర్ పి.ప్రభుదాసు గారికి మందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు






**ఎన్టీఆర్ జిల్లా** జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు న్యూహోప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవపాస్టర్ పి.ప్రభుదాసు కి స్థానిక నాయకులతో కలిసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల రాంబాబు, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్రెపాటి బుల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, మండల రైతు కార్యదర్శి గోళ్ళ రామకృష్ణ, జయంతిపురం గ్రామ పార్టీ మూడవతు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చరిత్రగణనీయమైనదని సిపిఐ మండల కార్యదర్శి తుర్లపాటి బాబు.



**ఏలూరు జిల్లా :** సిపిఐశతజయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈరోజు రేచర్ల గ్రామంలో సిపిఐ జండా ను మండల కార్యదర్శి తుర్లపాటి బాబు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం నుంచి ఇప్పటివరకు కష్టజీవులు పేదలు కార్మికుల పక్షాన నిలబడిన పార్టీ సిపిఐ మాత్రమేనని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది జైలు పాలు అయ్యారని ఎన్ని కష్టాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో పోరాటం సాగించి స్వాతంత్ర ఉద్యమాన్ని విజయవంతం చేశారని భూమి కోసం బుక్తి కోసం జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగా నా నిలబడిందని భూమి కోసం జరిగిన పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు రక్తతర్పణ చేశారని తెలంగాణలో 10 లక్షల భూములు పంపిణీ చేయించారని దేశవ్యాప్తంగాఅనేక భూ పోరాటాలకు సిపిఐ నాయకత్వం వహించిందని రాబోయే రోజుల్లో కార్మిక కర్షకులు మహిళా యువత విద్యార్థుల కోసం అనేక ఉద్యమాలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి దంతా కృష్ణ పార్టీ సభ్యులు ముళ్ళపూడి కృష్ణ పాలుదాసు చెంచయ్య రైతులు కలగుట్ల చెన్నయ్య జంజం వెంకటేశ్వరరావు అనగాని పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాడరేవులు షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వ శాఖ హిందీ సలహా కమిటీ సభ్యులుగా డాక్టర్ పిసీ రాయల్ ఎన్నిక



**తిరుపతి :** తిరుపతి భారత ప్రభుత్వం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఓడరేవులు, షిప్పింగ్ , జలమార్గాల మంత్రిత్వ శాఖ హిందీ సలహా కమిటీలో సభ్యుడిగా తిరుపతికి చెందిన డాక్టర్ పి.సి. రాయులను నియమించారు.ఈ నామినేషన్ తక్షణమే అమల్లోకి వస్తూ మూడుసంవత్సరాల కాలానికి వర్తించనుంది.పి.సి. రాయులు గతంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సి ఐ), సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ,గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బొగ్గు, ఉక్కు రంగాలకు సంబంధించిన సంస్థలు సహా భారత ప్రభుత్వంలోని అనేక కీలక మంత్రిత్వ శాఖలు మరియు చట్టబద్ధ సంస్థల్లో సభ్యుడిగా సేవలందించారు.అదేవిధంగా, భారత ప్రభుత్వ ఆహార శుద్ధి పరిశ్రమల టాస్క్ ఫోర్స్ చైర్మన్‌గా కూడా ఆయన బాధ్యతలు నిర్వహించారు.ప్రజా పరిపాలన, విధాన సలహా రంగాల్లో డాక్టర్ పి.సి. రాయులకు ఉన్న అనుభవం, మంత్రిత్వ శాఖ అధికారిక కార్యకలాపాల్లో హిందీ భాషను సమర్థవంతంగా ప్రోత్సహించడానికి మరియు అమలు చేయడానికి గణనీయంగా దోహదపడుతుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# క్రిస్మస్ పండుగ - దేవుని కుమారుడి జన్మదినోత్సవం

**(25 డిసెంబర్ : "క్రిస్మస్ పర్వదినం" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న 2 బిలియన్ల క్రిస్టియన్లు 25 డిసెంబర్ శుభ గడియల్లో ఘనంగా జరుపుకునే ప్రధాన పండుగ క్రిస్మస్ అని మనకు తెలుసు. "గాడ్స్ సన్ లేదా దేవుని కుమారుడు"గా జీసస్ క్రీస్ట్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకుంటారు. క్రీస్తు బోధించిన ప్రేమ, త్యాగం, కరుణ, శాంతి, సద్భావనలు, క్షమాగుణాలను మరోసారి మననం చేసుకోవడం, ప్రవక్తల ప్రవచనాల ద్వారా వినడం ఆ పండుగ ప్రత్యేకం. దురాశ, చేటు భావనలకు తావులేని మానవజాతి నిర్మింపబడాలని క్రీస్తు బోధించడం జరిగింది. ఇండ్లను విద్యుత్తు దీపాలతో అందంగా అలంకరించడం, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనను చేయడం, బంధుమిత్రులతో కలిసి శుభాకాంక్షలు పంచుకోవడం, క్రీస్తు జననాన్ని ఆహ్వానిస్తూ ప్రార్థనా గీతాలను (లేదా కరోల్స్) ఆలపించడం, కానుకలు పంచుకోవడం, ప్రత్యేక వంటలను ఆస్వాదించడం, కేకులు పంచడం, క్రిస్మస్ ట్రీని అలంకరించడం, శాంతా క్లాజ్ రూపాలను ధరించడం లేదా ఆహ్వానించడం లేదా రూపాలను ఏర్పాటు చేసుకోవడం, అరటి/మామిడి కొమ్మలతో అలంకరించడం, మట్టి ప్రమిదల్లో చమురు వేసి ఇంటిపై భాగాన అమర్చి వెలిగించడం లాంటి పలు కార్యక్రమాలను పవిత్ర భావనలతో చేయడం చూస్తుంటాం. ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించిన ఈ పండుగలో అన్ని మతాల ప్రజలు కూడా పాల్గొనడం, శుభాకాంక్షలు తెలియజేయడం గమనిస్తున్నాం.

మేరీ మాతకు క్రీస్తు జననం:

బెత్లహేమ్ నగరంలో మేరీ మాతకు క్రీస్తు జన్మించారని మనకు తెలుసు. బైబిల్‌లో జీసస్ క్రీస్తు పుట్టిన రోజును స్పష్టంగా వర్ణించనప్పటికీ క్రీస్తుశకం 336 ప్రాంతంలో రోమన్ రాజులు శీతాకాల ముగింపు వేళల్లో "అజేయ సూర్యుడి పునర్జన్మ లేదా ది రీబర్త్ ఆఫ్ ఇన్విన్సిబుల్ సన్"గా 25 డిసెంబర్‌న నిర్వహించుకోవడం ఆచారంగా మారింది. జీసస్ క్రీస్తు ప్రపంచాన్ని వెలుగులమయం (లైట్ ఆఫ్ ది వరల్డ్) చేసిన రోజుగా 25 డిసెంబర్‌కు ప్రాధాన్య ఇవ్వబడింది. కొన్ని క్రిస్టిమన్ సమూహాలు క్రిస్మస్ పండుగను జనవరి 06 లేదా మార్చి 25న (మేరీ మాత గర్భవతి అయిన రోజు) కూడా నిర్వహిమచుకుంటున్నారు. క్రీస్తు శకం 52 ప్రాంతంలో సెయింట్ థామస్ అనే క్రైస్తవ బోధకుడు భారత దేశానికి క్రిస్టియానిటీని పరిచయం చేసినట్లుగా చెబుతారు. నేడు భారత దేశవ్యాప్తంగా 24 మిలియన్ల క్రిస్టియన్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలు, గోవా, కేరళ, తమిళనాడు, పాండుచ్చెరీ లాంటి రాష్ట్రాల్లో క్రిస్టియన్ల జనాభా అధికంగా కనిపిస్తుంది. ముంబాయి మహానగరంలో కూడా ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నది.

క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతియుత సహజీవనం, కరుణ, దయ, క్షమాగుణాలను అలవాటు చేసుకొని విశ్వ మానవాళి సమైక్య భావనలతో జీవితాలను సుసంపన్నం చేసుకోవాలని, దురాశ, చెడు ఆలోచనలకు దూరంగా ఆదర్శప్రాయంగా జీవితాలను గడపడానికి కృషి చేయడమే అసలైన క్రిస్మస్ పండుగ కావాలని కోరుకుందాం. క్రిస్టియన్ సమాజానికి జీసస్ క్రీస్ట్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# సుపరిపాలనకు చిరునామా అటల్ బిహారీ వాజ్‌పాయి పాలన

**(25 డిసెంబర్ : అటల్ బిహారీ వాజపేయి జయంతి వేళ "సుపరిపాలన దినోత్సవం" సందర్భంగా)**

భారత మాజీ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు, కవి, రచయిత, జర్నలిస్టు, వక్త అటల్ బిహారీ వాజ్‌పాయి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏట 25 డిసెంబర్ రోజున భారత ప్రభుత్వం "సుపరిపాలన దినోత్సవం లేదా గుడ్ గవర్నెన్స్ డే" నిర్వహిస్తున్న విషయం మనకు తెలుసు. ఈ ఏడాది 25 డిసెంబర్ 2025 రోజున వాజ్‌పాయి 101వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ డిసెంబర్ 19 నుంచి 24 వరకు భారత ప్రభుత్వం "గ్రామాల వైపు సుపరిపాలన లేదా ప్రకాశన్ గామ్ కీ ఓర్" అనే నినాదాన్ని తీసుకొని పరిపాలనా యంత్రాంగాలను గ్రామీణ స్థాయికి తీసుకురావడం, గ్రామీణ ప్రజల సమస్యలను పరిష్కరించే మార్గాలు వెతకడం కొనసాగుతున్నది.

సుపరిపాలన ప్రధాన లక్షణాలు:

2014 నుంచి నిర్వహిస్తున్న సుపరిపాలన దినోత్సవంలో భాగంగా పరిపాలనా యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల అభిప్రాయాలకు సత్వర స్పందన, సమ్మిళిత - సమానత్వ అభివృద్ధి, మెజారిటీ ప్రజల అభిప్రాయాలకు పట్టం కట్టడం, చట్టాలకు లోబడి పాలన, అన్ని వర్గాల స్థానిక ప్రజల భాగస్వామ్యం, సమర్థవంతమైన సఫల పరిపాలన, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవడం, అధికార దుర్వినియోగాలను అరికట్టడం, నిధులను నిష్పక్షపాతంగా కేటాయించి సద్వినియోగపరచడం లాంటి అంశాలను జోడించి స్వపరిపాలనకు మెరుగులు దిద్దడం కొనసాగుతుంది. సుపరిపాలన అందించడానికి భారత కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా, ఆర్టీఐ చట్ట అమలు, మైగవ్ ప్లాట్‌ఫాం, స్వచ్ఛ భారత్ అభియాన్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, ప్రగతి 2.0 లాంటి పలు విప్లవాత్మక కార్యక్రమాలను రచించి అమలు చేస్తున్నది.

అటల్ బిహారీ వాజ్‌పాయి సుసంపన్న జీవితం:

25 డిసెంబర్ 1924న గ్వాలియర్‌లోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పాయి పిజీ వరకు విద్యను పూర్తి చేశారు. 1942లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించి క్విట్ ఇండియా ఉద్యమంలో పిడికిలా బిగించి పాల్గొన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో 9 సార్లు లోకసభకు ఎన్నిక కావడంతో పాటు రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. తన జీవితకాలంలో మూడు పర్యాయాలు (1996, 1998-99, 1999ం2004) ప్రధాన మంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, విదేశాంగ శాఖ మంత్రిగా,పలు పార్లమెంటరీ కమిటీలకు చైర్మన్‌గా అవిశ్రాంత అద్వితీయ సేవలు అందించారు. వాజ్‌పాయి పరిపాలనాదక్షతకు నిదర్శనాలుగా పోక్రాన్ అణు పరీక్ష నిర్వహణ, కార్గిల్ యుద్ధ విజయం, బంగారు చతుర్భుజ పథకం, పిఎం గ్రామీణ సడక్ యోజన, ఆర్థిక సంస్కరణల కొనసాగింపు లాంటివి కొన్ని మచ్చుకు ఉదాహరణలుగా పేర్కొనబడుతున్నాయి. అటల్ బిహారీ వాజ్‌పాయి అమూల్య సేవలకు మెచ్చిన కేంద్ర ప్రభుత్వం 2015లో భారత అత్యున్నత పౌర పురస్కారం "భారత రత్న" అందించడం జరిగింది. దీనికి తోడుగా పద్మ విభుషన్, ఉత్తమ పార్లమెంటేరియన్, మెరొక్కో ఆర్డర్ ఆఫ్ క్యాసమ్ అలోక్విట్ లాంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. 16 ఆగష్టు 2018న తుది శ్వాస విడిచిన అటల్ బిహారీ వాజ్‌పాయి పెళ్లి చేసుకోకుండా ఆజన్మ బ్రహ్మచారిగా జీవితాన్ని భరతమాత సేవకు అర్పించారు. వాజ్‌పాయి రాజకీయ జీవితం నేటి రాజకీయ నాయకులకు దారి దీపం కావాలని, పౌర సమాజానికి వారి సాధారణ సరళ నిస్వార్థ జీవితం ఆదర్శం కావాలని, ప్రభుత్వ యంత్రాంగం వారు చూపిన సుపరిపాలన అందించాలని కోరుకుందాం, నేడు 101వ జన్మదిన వేడుకల్లో సుపరిపాలనకు పునరంకితం కావాలని ఆశిద్దాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయదుర్గం

**" వినియోగదారుడా! నష్టపోవద్దు చట్టాలు తెలుసుకో "**









**రాయదుర్గం డిసెంబర్ 24** స్థానిక కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "జాతీయ వినియోగదారుల దినోత్సవం "ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు గారి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ,సమాజంలోని ప్రతి వినియోగదారుని హక్కులు ఏమిటి? వాటికి సమస్యలు ఎదురైనట్లయితే ఏ విధంగా పరిష్కరించుకోవాలని అనే విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వై.శంకర్ లీగల్ మెట్రో మెట్రాలజీ ఇన్స్పెక్టర్,గుంతకల్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సమాజంలో కొనుగోలు విషయంలో సమాజంలో మనము ఏవిధంగా మోసపోతున్నాము అనే అంశాన్ని ప్రయోగాత్మకంగా వివిధ రకాల తూనికలు కొలతలకు సంబంధించిన పరికరాలను ఉపయోగించి వివరించారు. అదేవిధంగా శ్రీ జి.సత్యనారాయణ రాయదుర్గం వినియోగదారుల సంఘం అధ్యక్షులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మనకు నష్టం జరిగినప్పుడు ఏ విధంగా పరిహారాన్ని పొందాలి. దానికోసం ఏ ఏ రకాల న్యాయస్థానాలు అందుబాటులో ఉన్నాయి అనే అంశం గురించి ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగం అధ్యాపకులు యమ్. లక్ష్మీనారాయణ జి.వినోద్ కుమార్ ఎం పాండురంగ, హరికుమార్ కంప్యూటర్ అప్లికేషన్ అధ్యాపకురాలు శ్రీమతి ఫరీసా ఫిర్దోస్, యన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. నారాయణ, తెలుగు విభాగం డాక్టర్ కే మల్లికార్జున, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు జీ బాబు మరియు ఇతర అధ్యాపక,అధ్యాపకేతర బృందం కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ వినియోగదారుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం



**ఏలూరు జిల్లా :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి లో వాణిజ్య శాస్త్ర విభాగ ఆదర్వం లో ది. 24- 12- 2025. జాతీయ వినియోగదారుల దినోత్సవమును ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల ప్రాముఖ్యతపై , ప్రతి వినియోగదారుడు తనకు కలిగిన హక్కులను తెలుసుకొని, అవసరమైన సందర్భాలలో వాటిని ధైర్యంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఎన్.జె.కె. నరేంద్ర కుమార్ వినియోగదారుల హక్కులపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నేటి పరిస్థితుల్లో వినియోగదారులు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరం వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి రాజా బాబు గారు వినియోగదారుల బాధ్యతలపై వివరిస్తూ, నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయడం, బిల్లులు భద్రపరచుకోవడం, గ్యారంటీ%-%వారంటీ వివరాలను పరిశీలించడం వంటి అంశాలు వినియోగదారుల కర్తవ్యాల్లో భాగమని పేర్కొన్నారు.ఇంగ్లీషు విభాగాధిపతి బి. శ్రీనివాసరావు గారు వినియోగదారుడికి నష్టం జరిగినప్పుడు ఎక్కడ ఫిర్యాదు చేయాలి అనే అంశంపై మాట్లాడారు. వినియోగదారుల ఫిర్యాదుల కోసం జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ 1915 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. అలాగే వస్తువుల వల్ల లేదా సేవల వల్ల ఎంత మేరకు నష్టం జరిగినా వినియోగదారుడు నష్టపరిహారం కోరే హక్కు కలిగి ఉంటాడని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐ. క్యూ. ఏ. సి. కో-ఆర్డినేటర్ డా. సయ్యద్ మీరు అంశాన్ని వివరించారు హసీం గారు 'వినియోగదారుడు అంటే ఎవరు?' అనే అంశాన్ని వివరించారు.ప్రతి వ్యక్తి రోజువారీ జీవితంలో వినియోగదారుడేనని పేర్కొంటూ, "మేలుకో వినియోగదారుడా %-% మేలుకో" అనే నినాదం ద్వారా వినియోగదారుల చైతన్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డి. శంకర్ పాలయ్య, వాణిజ్య శాస్త్ర విభాగం అధ్యాపకులు టి. గోపయ్య, పి. అచ్చి బాబు, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కళాశాల విద్యార్థులు మరియు సిబ్బందిలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# ఐటీడీఏ ద్వారా వచ్చే కాంట్రాక్ట్ పనులు ఆదివాసి నిరుద్యోగులకు కేటాయించాలని,ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డికి వినతి పత్రం ఇచ్చిన ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు.



**దేవీపట్నం డిసెంబర్ 24.** అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం నందు ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికి రంపచోడవరం ఐటీడీఏ మరియు చింతూరు ఐటీడీఏల పరిధిలో ఆదివాసీ నిరుద్యోగులు వేలాదిమంది ఎటువంటి ఉద్యోగం,స్వయం ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున ఐటీడీఏల పరిధిలలో కాంట్రాక్టర్ వర్కులు ఆదివాసి నిరుద్యోగులకు ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలని,పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం 42 గ్రామాలు సర్వం కోల్పోయారన్నారు.దేవీపట్నం మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇందుకూరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు.కానీ కళాశాలలో చదువుకుంటున్న ఆదివాసీ విద్యార్థులకు కళాశాలకు అనుబంధంగా హాస్టల్ ఏర్పాటు చేయలేదన్నారు. హాస్టల్ ఏర్పాటు చేస్తున్నట్టు వార్డెన్ను నియమించినట్టు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రంపచోడవరం వారు ఉత్తర్వులు పంపించారు.కానీ నేటికీ హాస్టల్ ఏర్పాటు చేయలేదని తెలియజేశారు.కావున తక్షణమే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా హాస్టల్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు అందజేశాము.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,వంతు బాలకృష్ణ,గంపా నాగరాజు,గుమ్మడి లోవప్రసాద్,ముర్ల సూర్య రెడ్డి,ముర్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కష్టజీవుల వెన్నంటే ఎర్రజెండా....

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్... ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష? చైతన్య.





**ఏలూరు,డిసెంబర్ 24** కష్టజీవుల వెన్నంటే ఎర్రజెండా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ర్యాలీని డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి కృష? చైతన్య జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం సూర్తే భవనం నుండి పవర్ పేట, గన్ బజార్, ఫ్లై ఓవర్, పాత బస్టాండ్, బిర్లా భవన్, మెయిన్ బజార్, హెడ్ పోస్ట్ ఆఫీస్, ఓవర్ బ్రిడ్జి, ఫైర్ స్టేషన్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ పార్క్, ఆర్ఆర్ పేట మీదుగా సిపిఐ ఆఫీసుకు చేరుకుంది. ఈ బైక్ ర్యాలీని ఉద్దేశించి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర? స్వాతంత్రం కోసం నాడు ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నారని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సిపిఐ పోరాడిందని ఈ సందర్భంగా అనేకమంది జైళ్ళ పాలయ్యారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం చేసే దిశగా ప్రజలతోపాటు కార్మిక,కర్షక, విద్యార్థి యువజన సంఘాలకు పోరాటాలు నేర్పింది సిపిఐ అని అన్నారు. కనీస వేతనాల అమలు కోసం పోరాటాలు చేసింది ఎర్రజెండా మాత్రమే అన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దేశ ప్రజలను చైతన్యవంతం చేసి కోట్లాది ఎకరాలు భూ పంపిణీ చేసిన ఘనత సిపిఐ కి ఉందన్నారు. సామాన్యుడికి బ్యాంకు సేవలు అందుబాటులో ఉండే విధంగా బ్యాంకులను జాతీయకరణ చేయించడంలో సిపిఐ కృషి ఉందన్నారు. దేశ అభివృద్ధికి రాజభరణాలు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగించి సంపదను దేశ ప్రగతికి వినియోగించడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. మోడీ 12 ఏళ్ల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ క్విడ్ ప్రో రూపంలో భారీగా విరాళాలు సేకరిస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు వ్యతిరేకంగా సమైక్య ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వెల్లడించారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష? చైతన్య మాట్లాడుతూ దేశంలోని సంపద ప్రజలకు చెందాలనే ఉద్దేశంతో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఎంతోమంది కమ్యూనిస్టులు అమరులయ్యారని గుర్తు చేశారు.అయితే స్వాతంత్రం సిద్ధించిన తర్వాత స్వాతంత్ర ఫలాలు నేటికీ ప్రజలకు చేరలేదని తెలిపారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మతోన్మాదం జరిగిందని, రాజ్యాంగ మార్పునకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సంపద సృష్టించకపోగా వారి వద్దనున్న సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని విమర్శించారు. స్వాతంత్రం సిద్ధించిన తరువాత నేటికీ గ్రామీణ ప్రాంతాలలో విద్య,వైద్యం, మౌలిక సదుపాయాలు నోచుకోలేక దుర్భర దారిద్య పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరో పోరాటం తప్పదని, సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని పాలకులను హెచ్చరించారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అగ్ర భాగాన నిలబడి అనేక పోరాటాలలో త్యాగాలు చేసి అమరులైన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికీ చెందాలని, వివక్షత లేని సమాజం ఉండాలని, ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలని అనేక పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ అన్నారు. సమ సమాజం కోసం, ప్రజల మధ్య అసమానతలు రూపుమాపటం కోసం సిపిఐ పోరాటం చేస్తూ నేడు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని, ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏరియా సహాయ కార్యదర్శి కూరెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మి, గొర్లి స్వాతి, సాయన అభిలాష్ కుమార్, కొండేటి రాంబాబు, మల్ల కనక, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, శాస్త్రి, కుమార్, ప్రసాద్, దుర్గారావు, సురేష్, లీలా ప్రసాద్, జానకిరామ్, ఆర్టీసీ ఆదినారాయణ, మెకానికల్ శాఖ సభ్యులు ఉప్పులూరి కేశవరావు, అమర్, బేతా శంకర్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు నుండి జగ్గయ్యపేట బయలుదేరు ఎడ్లబండ్లు లాటరీ గెలుపొందిన లబ్ధిదారులు





. **ఎన్టీఆర్ జిల్లా** పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవానికి సంబంధించిన ఎడ్లబండ్లు గురించి లాటరీ పద్ధతిలో ఈ రోజున పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ నందు ట్రాప్ పద్ధతిలో డ్రా తీయబడినవిసోమవారం రాత్రి శ్రీ గోపయ్య స్వామి శ్రీ తిరుపతమ్మ అమ్మవారు మరియు పరివార దేవతామూర్తులను పెనుగంచిప్రోలు రంగుల మండపం నుండి జగ్గయ్యపేట రంగులు మండపం వద్దకు ఎద్దుల బండి పైకి తీసుకొని వెళుటకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు నమోదు కాబడిన పేర్ల నుండి 24 12 2025 లాటరీ ద్వారా శ్రీ తాసిల్దార్,స్టేషన్ పెనుగంచిప్రోలు, స్టేషన్ ఫైర్, ఆఫీసర్ జగ్గయ్యపేట ఏఈ, ఎలక్ట్రికల్,పెనుగంచిప్రోలు మండల,సిబ్బంది రైతులు మీడియా సమస్యలు ఎంపిక చేసిన ఎద్దుల బండి వారి వివరములు మొదటి బండి శ్రీ పెద్ద తిరుపతమ్మ అమ్మవారు బొల్లెపల్లి నవ్య W/o పుల్లయ్య రెండవ బండి శ్రీ పెద్ద గోపయ్య స్వామి వారు చుంచు అఖిల్ మూడవ బండి శ్రీ ఉన్న ఊరు అంకమ్మ అమ్మవారు కొత్తపల్లి తులసి W/O కృష్ణ నాలుగవ బండి శ్రీ చంద్రమ్మ అమ్మవారు వేమూరి వెంకట నరసింహారావు ఐదవ బండి శ్రీ మల్లయ్య స్వామి వారు పద్మాల లక్ష్మి W/o లక్ష్మణరావు ఆరవ బండి శ్రీమద్దిరావమ్మ అమ్మవారు గోడపాటి మల్లిక W/O సాయిరాం ఏడవ బండి శ్రీ వినుకొండ అంకమ్మ అమ్మవారుదురిశాల రంగయ్య ఎనిమిదవ బండి శ్రీ తిరుపతమ్మ అమ్మవారు ఉత్సవమూర్తిలు పెనుగొండ నాగమణి తొమ్మిదవ బండి శ్రీ గోపయ్య స్వామి వారు ఉత్సవమూర్తులు దెబ్బల గణేష్ భరద్వాజ్ పదవ బండి శ్రీ పెద్దమ్మ అమ్మవారు లాహోరీ యశోద W/O శివప్రసాద్ పదకొండవ బండి శ్రీ గుర్రపు వాహనాలు జాల వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు స్టేషన్ ఆఫీసర్ ఎస్సై అర్జున్, ఫైర్ ఆఫీసర్, దేవాలయ ఈ ఈ రమాదేవి, డిప్యూటీ తాసిల్దార్, ఏఈ రాజు ఆలయ ప్రధాన అర్చకులు మర్రిబోయిన గోపి బాబు.దేవాలయ సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది వారు పాల్గొన్నారు

# పెద్ద కనపర్తి గ్రామంలోని మహిళా రైతులు.



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 24**శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని తొట్టంబేడుమండలం పెద్దకనపర్తి గ్రామంనందు సేంద్రియ ఎరువులతో వ్యవసాయాన్ని చేస్తూ అధిక దిగుబడులు సంపాదిస్తూ ,ఆర్థిక స్వాలంబనతతో ఆదర్శ రైతులకు గ్రామంలో మన్ననలు పొందుతున్న మహిళా రైతులు.పెద్ద కనపర్తి గ్రామంలోని పద్మావతి ,భ్రమరాంబ, సేంద్రియ వ్యవసాయంతో ఇంటి వద్దనే సేంద్రియ ఎరువుల్ని తయారు చేసుకొని వాటిని పంట పొలాలపై స్ప్రే చేస్తూ ఆర్గానిక్ పంటలు పండిస్తూ పలువురికి ఆదర్శనీయం గా నిలుస్తున్నారు.మహిళా రైతులు మాట్లాడుతూ. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయండి ఆరోగ్యానికి కాపాడుకోండి అనే పిలుపుమేరకు సేంద్రియ వ్యవసాయాన్ని కొనసాగిస్తూ. ఇంటి వద్దనే జీవామృతం , ఘనజీవామృతం,పంచదవ్య, వేపగింజల ద్రావణం.. ఇలాంటి సేంద్రియ ఎరువులను తయారుచేసి వాటిని పంట పొలాలపై వెదజల్లడం ద్వారా భూసారం పెరిగి భూమి సారవంతమై ప్రకృతిలో సహజంగా లభ్యమయ్యే సేంద్రియ నాణ్యమైన వ్యవసాయం చేయవచ్చని తెలియజేశారు. పండించే పంటలకు ప్రభుత్వం ఆర్గానిక్ సర్టిఫికెట్లు మంజూరు చేయడం ద్వారా తమ పండించే సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు అమ్ముకునే విధంగా ప్రభుత్వం తమకు అవకాశం కల్పిస్తుందని, ప్రభుత్వం రైతులని ఆదుకునే దిశగా రైతు భరోసాపథకం పేరిట తమ ఖాతాలో జమ చేస్తున్న నగదుతో నిధులతో, తాము ఈ జీవామృతాలను తయారు చేసుకుంటూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని మహిళలకు తోడ్పాటుగా అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి ఈ మహిళా రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## 2.సంవత్సరముల కాలపరిమితికి నడుపుకొనుటకు దేవస్థాన ప్రాంగణమందు సీల్డు టెండరు-కం-బహిరంగ వేలము పాటలు,

### శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం



**ఎన్టీఆర్ జిల్లా :**
జగ్గయ్యపేట.మండలంవేదాద్రి గ్రామంలోని ఈరోజు న పావన కృష్ణానదీ తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై నెలకొనియున్న యన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు ది.24-12-2025 బుధవారం ఉదయం గం. 11.00 లకు దేవదాయ ధర్మదాయ శాఖ, నందిగామ డివిజన్ తనిఖీదారు, శ్రీ జి. పవన్ కళ్యాణ్‌గారి పర్యవేక్షణలో, దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ కానూరి సురేష్ బాబు గారు మరియు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త శ్రీమతి డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు గారి తరుపున శ్రీ పి. రాంప్రసాద్ సమక్షములో (1) కొబ్బరి కాయలు-కిరాణా సామాగ్రి అమ్ముకొను హక్కు లైసెన్సునకు, (2) హోటల్ నడుపుకొను లైసెన్సు హక్కునకు మరియు (3) కూల్ డ్రింక్స్-పటములు-బొమ్మలు అమ్ముకొను హక్కునకు సదరు లైసెన్సులు అప్పగించిన నాటి నుండి ‘2’ సంవత్సరముల కాలపరిమితికి నడుపుకొనుటకు దేవస్థాన ప్రాంగణమందు సీల్డు టెండరు-కం-బహిరంగ వేలము పాటలు, ఇ-టెండర్లు జరుపగా కొబ్బరి కాయలు-కిరాణా అమ్ముకొను హక్కు లైసెన్సునకు సం. ‘1’ కి రు.18,50,000/-లు, కాఫీ హొటల్ లైసెన్సునకు సం. ‘1’ కి రు. 3,05,000/-లకు హెచ్చు పాటలు వచ్చినవి. ఇప్పటికే కొబ్బరి కాయలు-కిరాణా అమ్ముకొను హక్కు లైసెన్సునకు నాలుగు సార్లు, కాఫీ హొటల్ కి ‘3’ సార్లు వేలము పాటలు నిర్వహించినప్పటికి పాటలో పాల్గొనుటకు ఎవరు ఆసక్తి చూపనందున గత సంవత్సరం కన్నా సదరు ‘2’ లైసెన్సులకు హెచ్చుపాటలు తగ్గినవి. సదరు లైసెన్సులకు సీల్డు టెండరు, ఇ-టెండరు నందు ఎవరు పాల్గొనలేదు. అదేవిధముగా కూల్ డ్రింక్స్-పటములు-బొమ్మలు అమ్ముకొను హక్కు లైసెన్సునకు ‘3’ గ్గురు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనుటకు ముందుకు రాని కారణంగా సదరు లైసెన్సునకు వేలంపాట/టెండర్లు వాయిదా వేయడమైనదని తెలియజేయడమైనది.

## ఏలూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులుగా రావూరి కృష?.



**ఏలూరు జిల్లా :**కల్మషం లేని వ్యక్తి, మాన అందరికీ అత్యంత శ్రేయోభిలాషులు, ఎప్పుడు చిరునవ్వుతో ఉండే ఏలూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందున హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరూ చేయాలి..... మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు.




**శ్రీకాళహస్తి,** పట్టణంలోని డిఆర్డిఏ మహిళ సమైక్య కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ప్రకృతి వ్యవసాయం అంటే చాలా ఇష్టం అన్నారు. నేను కూడా ఒక ఎకరం పొలంలో ప్రకృతి వ్యవసాయం చేసి అందులో వచ్చే పెస్టిసైడ్స్ లేని కూరగాయలను తన కుటుంబ వాడుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు రైతుల కు పలు సూచనలు చేశారు. వ్యవసాయ శాఖ అధికారి(ఏడిఏ) రమేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సురేందర్ రెడ్డి(ఏవో) మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెంచుకుంటూ సేంద్రియ ఎరువుల వాడకంతో రసాయనిక రహిత పంటలు సాగుచేసి లాభాలు పొందాలన్నారు. పెరిటి సాగుతో లాభాలు పొందవచ్చని ప్రతి రైతు తమ పరిధిలో విరి విరి గా కూరగాయల సాగు చేసి నిత్య సంపాదన చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ నరసింహులు, సీసీలు, వివో ఏలు, ఎస్ హెచ్ జి లీడర్లు, ఎఫ్ఎమ్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కొత్త సంవత్సరం సంక్రాంతి సందర్భంగా నాటుసారా వ్యాపారస్తులకు ఎలాంటి బెల్లం విక్రయాలు జరుపవద్దని సూచనలు జారీ చేశారు.





**ఏలూరు జిల్లా :** ఎక్సైజ్ అధికారులు బుధవారం బెల్లం వ్యాపారస్థులతో సమావేశం ఏర్పాటు చేసి క్రిస్మస్, నీవు ఇయర్, సంక్రాతి సందర్భంగా నాటు సారాయి వ్యాపారస్థులకు ఎలాంటి బెల్లం విక్రయలు జరుపవద్దని సూచనలు జారీ చేసారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన మైనారిటీ నాయకుడు కాలేషా



**కలకడ, డిసెంబర్ 24** కలకడ పట్టణానికి చెందిన మండల వైసీపీ మైనారిటీ విభాగం ఉపాధ్యక్షుడు ఎస్.కాలేషా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం పులివెందులకు వచ్చిన మాజీ సీ.ఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మైనారిటీలకు ప్రత్యేక గౌరవం లభించిందని, ప్రభుత్వ పాలనలోనూ సముచిత స్థానం కల్పించారని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి కాలేషా తీసుకెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ పాలనలో మైనార్టీల సంక్షేమం కోసం చేసిన కృషిని విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ సీఎం జగన్ సూచించినట్లు తెలిపారు.

## క్రీస్తు యేసును ప్రభువు మరియు రక్షకునిగా విశ్వసించే వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు



**రేణిగుంట డిసెంబర్ 24**ఈ అనిశ్చిత మరియు భారమైన సమయాల్లో, గాబ్రియేల్ దేవదూత చెప్పిన మాటలతో నేను మిమ్మల్ని ప్రోత్సహించాలనుకుంటున్నాను: “భయపడకు.” నాలుగు వందల సంవత్సరాలకు పైగా, ఇశ్రాయెల్ మెస్సీయ రాకడ కోసం నిరీక్షణతో ఎదురుచూసింది. ఆ సుదీర మౌనాన్ని దేవుడు మరిచిపోలేదు. ఈ క్రిస్మస్ సీజన్ మనలో చాలా మందికి భిన్నంగా కనిపించవచ్చు. కొందరికి ఆనందం మరియు వేడుకతో నిండి ఉంటుంది. ఇతరులకు, దుఃఖం ఉంది, ప్రియమైన వ్యక్తి తప్పిపోయాడు, టేబుల్ వద్ద ఖాళీ కుర్చీ. కొందరు శాంతి కోసం తహతహలాడుతున్నారు. కొందరైతే ఒక కష్టాన్ని మరొకటి వెంబడించడం ఎందుకు అని దేవుడికి మొర పెట్టుకుంటున్నారు. కొందరు అలసిపోతారు, నిరాశతో అలసిపోయారు, నిరుత్సాహానికి గురవుతారు, లేదా కాంతి సీజన్‌లో నిస్సహాయంగా ఉన్నారు.ప్రియమైన సహోదర సహోదరీలారా, ఈరోజు మీరు ఎక్కడ ఉన్నా, మీరు ఏ భారాన్ని మోస్తున్నప్పటికీ, ఇది తెలుసుకోండి: యేసు మిమ్మల్ని కలవడానికి సిద్ధంగా ఉన్నాడు. అతను మహిమలో మాత్రమే కాదు, సౌమ్యతతో వస్తాడు. విరిగిన హృదయాన్ని ఓదార్చడానికి, అలసిపోయిన వారిని బలపరచడానికి మరియు కలత చెందిన ఆత్మలకు శాంతిని కలిగించడానికి ఆయన వస్తాడు. అతను మీతో ఉన్నాడు. భయపడకు. అతని వాక్యం ద్వారా, ప్రార్థన ద్వారా, మీ చుట్టూ ఉన్న వ్యక్తుల ద్వారా తనను తాను బహిర్గతం చేయమని అతనిని అడగండి. బెత్లెహేములో జన్మించిన క్రీస్తు నేటికీ సమీపిస్తున్నాడు. ఆయన సన్నిధి మన నిరీక్షణ, ఆయన ప్రేమ స్థిరంగా ఉంటుంది.
ఆర్ టి. రేవ్. డాక్టర్.ఈ.విజయ భాస్కర్ బిషప్‌జి దక్షిణ ఆంధ్ర లూథరన్ చర్చి

## ధర్మాజీగూడెం మూలలంపాడు గ్రామ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.




**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలంలో ములగలాంపాడు గ్రామం, ధర్మాజీగూడెం గ్రామంలో పొలం పిలుస్తోంది ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయధికారి వారు రైతులుకు రబి ఎరువులు యాజమాన్యం పై వివరించడం జరిగింది, రబి సీజన్ లో వేసిన పంటలు , మొక్కజొన్న, పొగాకు, ఇతర పంటలు తప్పకుండా పంట నమోదు చేయించుకోవాలి అని రైతులుకు చెప్పడం జరిగింది. పంటల్లో చీడ, పీడలు గురించి సూచనలు మెలకువలు ఇవ్వడం జరిగింది.

# జిల్లా పోలీసుల పనితీరు అదుతేం. ఎస్పీ నరసింహా




**సూర్యాపేటజిల్లా** జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా పోలీసు అధికారులతో ఎస్పి నరసింహ ఐపీఎస్ పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరూ బాగా పని చేశారు, రాబోవు రోజుల్లో కూడా ఇలాగే ప్రజల మద్దతు పొందేలా పని చేయాలని కోరారు. కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని,నాణ్యమైన దర్యాప్తు చేయాలి, పిర్యాదు లపై త్వరగా స్పందించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు.నూతన సంవత్సర వేడుకలకు పట్టిష్ట బందోబస్తు నిర్వహిం చాలని ఆదేశించారు.ఎక్కడ కూడా గొడవలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. పెట్రోలింగ్ చేయాలని అన్నారు. బహిరంగంగా మద్యం తాగితే కేసులు నమోదు చేయాలి. బాణాసంచా,DJలు నిషేధించాలి అని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో సిబ్బంది బాగా పనిచేశారని ఎక్కడ అలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అభినందించి అందించారు

## ఉదయం టిఫిన్ తినకపోతే షుగర్ వస్తుందా.. అసలు నిజం తెలిస్తే షాకే..



నేటి ఉరుకుల పరుగుల జీవితం లో చాలా మంది సమయం లేకనో లేదా బరువు తగ్గాలనే ఉద్దేశంతోనో చేసే అతిపెద్ద తప్పు అల్పాహారం మానేయడం. ఆఫీసు హడావిడిలోనో, ఆలస్యంగా నిద్రలేవడం వల్లనో టిఫిన్ చేయకుండా నేరుగా మధ్యాహ్నం భోజనం చేసే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అయితే ఈ అలవాటు మీ శరీరానికి ఎంతటి నష్టం చేస్తుందో తెలుసా..? వైద్య నిపుణులు చెబుతున్న షాకింగ్ విషయాల గురించి తెలుసుకుందాం..బ్రేక్ ఫాస్ట్ ఎందుకు ముఖ్యం: రాత్రి భోజనం తర్వాత దాదాపు 8 నుండి 10 గంటల పాటు మన శరీరం ఆహారం లేకుండా ఉంటుంది. నిద్ర లేచిన తర్వాత శరీరానికి, మెదడుకు తక్షణ శక్తి అవసరం. ఉదయాన్నే అల్పాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. దీనిని దాటవేయడం వల్ల శరీర పనితీరు మందగించి, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.అల్పాహారం మానేసే వారికి టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 30 శాతం ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉదయం ఆహారం తీసుకోకపోతే రక్తంలోని గ్లూకోజ్ స్థాయిల్లో అసమతుల్యత ఏర్పడుతుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడానికి శరీరం అధికంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. దీనివల్ల క్లోమ గ్రంథి త్వరగా అలసిపోయి, ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చివరికి మధుమేహంగా మారుతుంది.చాలా మంది అల్పాహారం మానేస్తే కేలరీలు తగ్గి బరువు తగ్గుతామని భావిస్తారు. కానీ సోషల్ మీడియాలో వచ్చే ఈ వార్తలు పూర్తిగా అవాస్తవం. ఉదయం పూట ఏమీ తినకపోవడం వల్ల మధ్యాహ్నానికి ఆకలి విపరీతంగా పెరుగుతుంది. దీనివల్ల భోజన సమయంలో తెలియకుండానే ఎక్కువ ఆహారం తీసేసుకుంటారు. తీవ్రమైన ఆకలి వల్ల మనసు ఫాస్ట్ ఫుడ్, స్నాక్స్ లేదా స్వీట్ల వైపు మొగ్గు చూపుతుంది.మెటబాలిజం మందగించడం: ఆహారం లేకపోవడం వల్ల జీవక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల శరీరంలో కేలరీలు తక్కువగా బర్న్ అయ్యి, కొవ్వు రూపంలో నిల్వ చేరతాయి. ఫలితంగా బరువు తగ్గడానికి బదులు మరింత పెరుగుతారు.శక్తి తగ్గుదల - అలసట: జీవక్రియ నెమ్మదించడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పడిపోతాయి. దీనివల్ల రోజంతా నీరసంగా ఉండటం ఏ పనిపైనా ఏకాగ్రత కుదరకపోవడం, త్వరగా అలసిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయం పూట పోషకాలున్న ఆహారాన్ని ఖచ్చితంగా తీసుకోవాలి. అల్పాహారం అనేది కేవలం ఆకలి తీర్చుకోవడమే కాదు.. అది మీ రోజువారీ ఆరోగ్యానికి పునాది.

## కలబందతో కాస్త భద్రంగానే ఉండాలి.. లేదంటే, కథ అడ్డం తిరిగినట్టే..! ఏమౌతుందో తెలిస్తే



కలబంద చర్మ, కేశ సంరక్షణకు ప్రసిద్ధి. మచ్చలు, పిగ్మెంటేషన్ ను తగ్గిస్తుంది. అయితే, అలెర్జీలు, సూర్యరశ్మి సున్నితత్వం, జిడ్డు చర్మానికి మొటిమలు వంటి దుష్ప్రభావాలున్నాయి. సరైన పద్ధతిలో కలబంద జెల్‌ను వాడితే ముఖానికి మంచి మెరుపు వస్తుంది. దుష్ప్రభావాలను నివారించడానికి జాగ్రత్తగా వాడాలి.అలోవెరా.. దీనినే కలబంద అని పిలుస్తారు. సాధారణంగా కలబందను చర్మానికి సురక్షితమైనదిగా చెబుతారు. కానీ, కొంతమందికి అలోవెరా సైడ్ఎఫెక్ట్స్ కూడా ఉంటాయని మీకు తెలుసా.? ముఖానికి కలబందను పూయడం వల్ల మచ్చలు, పిగ్మెంటేషన్ వంటి అనేక చర్మ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. అంతేకాదు.. కలబందను ఆరోగ్యకరమైన తల చర్మం, జుట్టును నిర్వహించడానికి కూడా ఉపయోగిస్తారు. కానీ, కలబంద కూడా దుష్ప్రభావాలను కలిగిస్తుందని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. కొంతమందిలో కలబందను ఉపయోగించడం వల్ల చర్మంపై పిగ్మెంటేషన్ ఎక్కువగా వస్తుంది. కొంతమందికి కలబంద వల్ల అలెర్జీ కలిగిస్తుంది. దీనివల్ల చర్మం ఎరుపు, దురద లేదా వాపు వస్తుంది.కలబందను పూయడం వల్ల కొంతమందిలో సూర్యరశ్మికి సున్నితత్వం పెరుగుతుంది. ఇది వడదెబ్బ లేదా టానింగ్‌కు దారితీస్తుంది. కలబంద చర్మాన్ని తేమగా చేస్తుంది. అందువల్ల, ఇది పొడి చర్మానికి మంచిది. కానీ కలబంద జెల్ జిడ్డుగల చర్మాన్ని మరింత జిడ్డుగా చేస్తుంది. ఇది మొటిమల సమస్యను పెంచుతుంది.కలబంద జెల్ ని సరిగ్గా వాడటం వల్ల మీ ముఖానికి అద్భుతమైన మెరుపు వస్తుంది. దీని కోసం, కలబంద ముక్కను తీసుకుని అందులోని రబ్బరు పాలు విడిపోయే వరకు నీటిలో కాసేపు నానబెట్టండి. ఇప్పుడు, ఆ ఆకును నీటితో బాగా కడిగి, జెల్ తీసి, మీ ముఖం మీద 5 నుండి 7 నిమిషాలు మసాజ్ చేయండి. తరువాత, మీ ముఖాన్ని కడగాలి.ఇకపోతే, కొందరు కలబందను ఆహారంలో భాగంగా కూడా తీసుకుంటారు. అలాంటివారు కూడా కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. కలబంద ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె కొట్టుకోవడం మందగిస్తుంది. దీని వల్ల శరీరంలో అలసట, బలహీనత వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. అలాగే, కొందరిలో కలబందను ఎక్కుతగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. విరేచనాలు, కడుపు నొప్పి వస్తుంది. కలబందలో బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇది కాలేయం నిర్విషీకరణ ప్రక్రియను అడ్డుకుంటుంది. కాబట్టి, కలబందను తీసుకునే వాళ్లు తప్పనిసరిగా వైద్యుల సలహా పాటించాల్సి ఉంటుంది.

# జిల్లాలో పెరిగిన క్రైమ్ రేటు

**- పోలీసులకు సవాల్ గా మారిన సైబర్ నేరాలు..**
**- అక్రమ రవాణాను అడ్డుకోవడంలో పోలీసుల కీలక పాత్ర..**




**డిసెంబర్ 25 వికారాబాద్ :** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ జిల్లా ప్రజల భద్రత కోసం కీలక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సైబర్ నేరాలు తగ్గించే దిశగా కూడా పోలీస్ శాఖ కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. .. గత 2024 ఏడాది కంటే 2025 సంవత్సరంలో స్వల్పంగా 3.31 శాతం నేరాలు పెరిగాయని వెల్లడించారు. 2024 సంవత్సరంలో (నవంబర్ నెల వరకు) నమోదైన కేసుల మొత్తం సంఖ్య 3,691 కాగా, ప్రస్తుత సంవత్సరం 2025లో ఇప్పటి వరకు మొత్తం 3,813 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరం (2024)తో పోల్చితే నేరాల రేటు స్వల్పంగా పెరిగింది. 2024లో ఇదే కాలంతో పోల్చితే 2025 నవంబర్ వరకు మొత్తం 122 కేసులు పెరిగాయని వెల్లడించారు.ఈ ఏడాది వార్షిక నివేదిక ప్రకారం చూస్తే ఆర్థిక లావాదేవీల కోసం జరిగిన హత్య కేసులు గత ఏడాది కేవలం ఒకటి మాత్రమే నమోదు కాగా, ఈ ఏది 4 కేసులు నమోదయ్యాయి. ఇతర హత్య కేసులు గత ఏడాది 22 నమోదు కాగా,ఈ ఏడాది 25 కేసులు నమోదు అయ్యాయి. అందులో 24 కేసులలో నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది. ఇక మహిళలపై అత్యాచారం కేసులు మాత్రం తగ్గడం లేదు. గత ఏడాది 64 అత్యాచారం కేసులు నమోదు అయితే, ఈ ఏడాది 63 కేసులు నమోదు అయ్యాయి. ఈ 63 కేసుల్లోనూ నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపి, వంద శాతం కేసుల పరిష్కారం చూపించారు. ఇక 2024 సంవత్సరంతో పోల్చితే, ప్రస్తుత సంవత్సరంలో తీవ్రమైన కేసుల నమోదు స్వల్పంగా మొత్తం 05 తీవ్రమైన కేసులు పెరగడం జరిగింది.

- పోలీసులకు సవాల్ గా మారిన సైబర్ నేరాలు..

ఈ ఏడాది జిల్లా పోలీస్ శాఖకు సైబర్ నేరాలు ప్రధాన సవాలుగా మారాయి. సైబర్ నేరగాళ్లు తమ గుర్తింపు, ఉన్న ప్రదేశాలను దాచడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులను తరచుగా వినియోగిస్తున్నారు. ఈ నేరాలు అనేక సందరాలేలో భౌగోళిక సరిహద్దులను దాటి జరుగుతుండటంతో దర్యాప్తు ప్రక్రియ మరింత క్లిష్టంగా మారుతోంది.సాంకేతికత నిరంతరం మారుతూ ఉండటంతో, పోలీస్ బలగాలు తమ నైపుణ్యాలు, సాధనాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాల్సిన అవసరం ఉంది.ఈ ఏడాది జిల్లాలో మొత్తం 184 కేసులు ఎఫ్ఐఆర్‌లుగా నమోదు చేయబడాయి.ఈ కేసులలో న్యాయస్థానం నుంచి మొత్తం రూ.91,76,248 విలువైన రీఫండ్ ఆదేశాలు పొందడం జరిగింది.

- ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ విజయవంతం..

2025వ సంవత్సరంలో జనవరి, జూలై మాసాల్లో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలను వికారాబాద్ పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం కోసం ఒక్కో సబ్ ఇన్స్పెక్టర్, నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లతో కూడిన మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పక్కా ప్రణాళిక, అవిశ్రాంత క్షేత్రస్థాయి పని, సమన్వయ ప్రయత్నాలతో వికారాబాద్ పోలీసులు మొత్తం 39 ఎఫ్.ఐ.ఆర్ లను నమోదు చేసి, 284 మంది బాలురు, 27 మంది బాలికలు 311 మంది పిల్లలను విజయవంతంగా రక్షించారు.

అలాగే జిల్లా షీ టీమ్ పోలీసులు ప్రజల్లో అవగాహన కల్పించడానికి, మహిళలపై జరుగుతున్న నేరాలను తగ్గించడానికి జిల్లావ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో డయల్ 100, మహిళలపై నేరాలు, ఎన్.డి.పి.ఎస్ చట్టంపై చురుకుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అదుతేమైన నిబద్ధత, విస్తృతమైన చేరువతో, వివిధ ప్రాంతాలలో ఈ ఏడాది మొత్తం 224 అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా జిల్లాలోని మహిళలు, మైనర్ బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎంతో శ్రద్ధతో పనిచేస్తోంది. నివారణ, అవగాహన పై ప్రత్యేక దృష్టి సారించి, ఈ విభాగం పాఠశాలలు, కళాశాలల్లో విజయవంతంగా 152 అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది.

- అక్రమ రవాణాను అడ్డుకోవడంలో పోలీసుల కీలక పాత్ర..

జిల్లాలో పెద్ద మొత్తంలో పిడిఎస్ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నందుకు సంబంధించి ఈ ఏడాది మొత్తం 24 కేసులు నమోదయ్యాయి. అధికారులు రూ.5,95,500 విలువైన 604.7 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇసుక, కలప, ఎర్రమట్టి, ఎర్రరాయి, గ్రావెల్ అక్రమ రవాణాకు సంబంధించి జిల్లాలో మొత్తం 221 కేసులు నమోదయ్యాయి. దీనికి సంబంధించి రవాణాకు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గంజాయి నేరస్థులపై ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద మొత్తం 11 కేసులు నమోదయ్యాయి. 8.923 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, 17 మంది నేరస్థులను అదుపులోకి తీసుకున్నారు. 604 మంది వ్యక్తులపై మొత్తం 93 జూదం కేసులు నమోదు చేసి,రూ.13,62,626 నగదును స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 2 నాటుసారా కేసులు, 7 ఆహార కల్తీ కేసులు, 3 చైనా మాంజా కేసులు, 4 నకిలీ విత్తనాల కేసులు, 11 గుట్కా కేసులు అలాగే 100 ఎక్సైజ్ చట్టం కేసులు నమోదయ్యాయి.

- కార్డన్ అండ్ సెర్చ్ లో 378 వాహనాలను స్వాధీనం..

2025వ సంవత్సరంలో జిల్లాలో మొత్తం 8 కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల్లో 378 వాహనాలను స్వాధీనం చేసుకొని, వాహనాల పత్రాలను వెరిఫై చేసిన తర్వాత, జరిమానాలు విధించి వాహనాలన్నింటినీ వాటి యజమానులకు అప్పగించడం జరిగింది. అలాగే 2025వ సంవత్సరంలో, మొత్తం 28830 డయల్ 100 కాల్స్ అందాయి. బ్లూ కోల్ట్స్ ద్వారా ఈ కాల్స్‌ను అటెండ్ చేయడం జరిగింది. వీటిలో 129 కాల్స్ ఎఫ్.ఐ.ఆర్ నమోదుతో ముగియగా, 27746 కాల్స్ రాజీ అయ్యాయి. 955 కాల్స్ ఇతర కారణాల ద్వారా పరిష్కరించబడ్డాయి. ప్రధానంగా ఈ సంవత్సరంలో మొత్తం 30 శిక్షణ బ్యాచ్‌లు పూర్తి చేయబడ్డాయి. వీటిలో 544 మంది అధికారులు, సిబ్బందికి కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై శిక్షణ ఇచ్చారు. ఇందులో కోర్టు డ్యూటీ ఆఫీసర్ల కోసం వర్క్‌షాప్‌లు, సైబర్ క్రైమ్ కేసుల విచారణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత మార్గదర్శకాల అమలు, కొత్త క్రిమినల్ చట్టాలకు అనుగుణంగా ఆధునిక నేర పరిశోధనలో ఫోరెన్సిక్స్ పాత్ర వంటి అంశాలపై శిక్షణ అందించారు.

2025 సంవత్సరంలో మొత్తంగా 45 ముఖ్యమైన బందోబస్తు విధులు నిర్వహించబడగా, అందుకోసం 3358 మంది అధికారులు సిబ్బందిని మోహరించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రక్క ప్రణాళికతతో, పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారంతో అలాగే ఇతర శాఖల అధికారుల సహకారంతో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఈమధ్యే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, దానయ్యలు పాల్గొన్నారు.

# డిజిటల్ మోసాలను అరికట్టాలి: జాయింట్ కలెక్టర్ సీతారామారావు.




**సూర్యాపేట జిల్లా :**జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా సూర్యపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై జిల్లా అధికారి శోభన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. సీతారామరావు పాల్గొని మాట్లాడారు ప్రస్తుత రోజుల్లో రకరకాల మోసాలు జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా డిజిటల్ మోసాలను అరికట్టే విధంగా ప్రజలు అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు, ఐఏఎస్ ఐపీఎస్ స్థాయి అధికారులు కూడా డిజిటల్ మోసాల ఉచ్చులో పడిపోతున్నారని తెలియజేశారు, ప్రస్తుత కాలంలో ప్రతి వస్తువులో కల్తీ వస్తువులు ఉన్నాయని ప్రజలు అడ్వర్టైజ్మెంట్ లు చూసి మోసపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ పెండెం.వెంకట రమణ మాట్లాడుతూ ఒకటి కొంటే ఒకటి ఫ్రీ అనే ప్రకటనలు నమ్మొద్దని మందులు కొనేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ప్రజలు అవగాహనతో వైద్య సేవలు పొందాలని వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెంటనే కంప్లైంట్ చేయవచ్చని తెలియజేశారు, అనంతరం ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మనము తీసుకునే ఆహారం ఒకటికి రెండు సార్లు చూసుకోవాలని, ఎక్కడైనా తేడా వస్తే టోల్ ఫ్రీ నెంబర్లు ఉపయోగించుకొని కంప్లైంట్ చేయవచ్చని తెలియజేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి శోభన్ బాబు మాట్లాడుతూ ప్రజలు అవేర్నెస్తో ఉండాలని మోసపూరిత ప్రకటనలను చూసి అత్యాశకు పోయి మీ డబ్బులు గుల్ల చేసుకోవద్దని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల సభ్యులు ఐసిడిఎస్ పిల్లల మరి.వెంకటేశ్వర్లు దేవులపల్లి ప్రేమ్ సాగర్, సూర్యాపేట వినియోగదారుల సంఘం అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, భారత్, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంక్ యజమానులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సూర్యాపేట వినియోగదారుల ఫోరం అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ కి జాయింట్ కలెక్టర్ శాలువాతో సన్మానం చేశారు.

# మన్నెగూడ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన ధరక్షన్ తమన్నా ఆజీమ్ పటేల్

**- గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**
**- ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా**




**డిసెంబర్ 25 పరిగి :**గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ప్రజలు మాపై నమ్మకం ఉంచి గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించి ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా ప్రజలు నాకిచ్చిన ఈ బాధ్యతను గ్రామ అభివృద్ధి కొరకై అంకితం చేస్తానని ధరక్షన్ తమన్నా ఆజీమ్ పటేల్ తెలిపారు. ఇటీవలే నిర్వహించిన 3వ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మన్నెగూడ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన ధరక్షన్ తమన్నా ఆజీమ్ పటేల్. సోమవారం తహసిల్దార్ సమక్షంలో గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మొదటిసారిగా గ్రామ సర్పంచిగా ఎన్నుకోబడిన సందర్భంగా బుధవారం తనకు మద్దతు తెలిపిన యువకులు వార్డు మెంబర్లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నామినేషన్ వేసిన నాటినుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువకులందరూ రాత్రింబవళ్లు కష్టపడి.. నాకు అన్ని విధాలుగా సహకరించి నన్ను గెలిపించారని నాకు సపోర్ట్ చేసిన యువకులు, గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటామన్నారు. గ్రామ ప్రజలు నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామ ప్రజల అందరి సలహాల మేరకు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెంచరీలతో దుమ్ముదులిపిన కోహ్లీ, రోహిత్ శర్మ



## ప్రారంభమైన విజయ్ హజారే ట్రోఫీ

## పరుగుల వరద పారించిన దిగ్గజాలు

భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజే టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ బ్యాట్‌లతో మైదానంలో పరుగుల వరద పారించారు. ఒకవైపు విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి మైలురాయిని అధిగమించగా, మరోవైపు రోహిత్ శర్మ తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు. ఢిల్లీ తరపున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తీయడం ద్వారా విరాట్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 16,000 పరుగుల చారిత్రక రికార్డు మైలురాయిని చేరుకున్నారు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ బ్యాట్స్‌మన్‌గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.మరోవైపు విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ముంబై జట్టు తరపున ఆడుతున్న రోహిత్ శర్మ, సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. దేశీయ 50 ఓవర్ల టోర్నమెంట్లు (విజయ్ హజారే వంటివి), అంతర్జాతీయ వన్డేలు రెండింటినీ కలిపి 'లిస్ట్-ఎ' క్రికెట్‌గా పరిగణిస్తారు. ఇందులో అత్యధిక పరుగుల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం గ్రాహం గూచ్ (22,000 పైచిలుకు) పేరిట ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరు కలిసి తమ జట్ల కోసం ఇరువురు సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్ అభిమానులకు పెద్ద పండగ లాంటి వార్త.

# ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ



విజయ్ హజారే ట్రోఫీలో బుధవారం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లో సెంచరీ చేసి కొత్త రికార్డు సృష్టించాడు, కానీ కొన్ని గంటల్లోనే జార?ండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ వైభవ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ చేసి తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఇషాన్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సెంచరీ సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, విజయ్ హజారేలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు వీరిద్దరి పేరిట లేదు. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ కేవలం 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సకిబుల్ ఘనీ పేరిట నమోదైంది. ఇషాన్ కిషన్ విధ్వంసకర ఇన్నింగ్స్ సోషల్ మీడియాలో బాగా చర్చనీయాంశమైంది. 27 ఏళ్ల ఇషాన్ కిషన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుంచి 7 ఫోర్లు, 14 సిక్సులు వచ్చాయి. కర్ణాటకపై ఇషాన్ స్ట్రైక్ రేట్ 300 కంటే ఎక్కువగా ఉంది. దీంతో అభిమానులు ఈ బ్యాట్స్‌మెన్‌ను 2026 టీ20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియాలో ఎంపిక చేయాలని సంతోషిస్తున్నారు. బిహార్ తరపున వైభవ్ సూర్యవంశీ 84 బంతుల్లో 190 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 16 ఫోర్లు, 15 సిక్సులు వచ్చాయి. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ 40 బంతుల్లో 128 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను 10 ఫోర్లు, 12 సిక్సులు కొట్టాడు. వీరిద్దరితో పాటు ఆయుష్ లోహరుకా 56 బంతుల్లో 116 పరుగులు చేశాడు. ఈ ముగ్గురి సెంచరీల సహాయంతో బీహార్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని గెలిపించిన ఇషాన్ కిషన్ విజయ్ హజారే ట్రోఫీలో మిడిల్ ఆర్డర్‌లో ఆడాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులు చేశాడు. ఇషాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ సహాయంతో జార?ండ్ 50 ఓవర్లలో 412 పరుగుల భారీ స్కోరు సాధించింది.

# సందిగ్ధంలో పడిన యష్ దయాళ్ భవిష్యత్తు

ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించి, ఆ తర్వాత 2026 సీజన్ కోసం రూ. 11 కోట్లకు పైగా భారీ ధరతో రిటైన్ అయిన యష్ దయాళ్ ఇప్పుడు తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. జైపూర్‌లోని ఒక మైనర్ బాలిక చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో, బెయిల్ కోసం యష్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. జైపూర్ పోక్సో కోర్టు అతని పిటిషన్‌ను కొట్టివేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజస్థాన్‌కు చెందిన ఒక 17 ఏళ్ల బాలిక యష్ దయాళ్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. క్రికెట్ కెరీర్‌లో సహాయం చేస్తానని నమ్మించి, ఎమోషనల్‌గా బ్లాక్‌మెయిల్ చేస్తూ గత రెండేళ్లుగా తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. యష్ దయాళ్‌పై ఇది రెండో కేసు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఒక మహిళను పెళ్లి పేరుతో మోసం చేశాడనే ఆరోపణలపై ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 69 కింద కేసు నమోదైంది. జైపూర్ కేసులో బాధితురాలు మైనర్ కావడంతో పోలీసులు అత్యంత కఠినమైన పోక్సో చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జైపూర్ కోర్టులో విచారణ సందర్భంగా యష్ దయాళ్ తరపు న్యాయవాదులు.. ఇది తప్పుడు కేసు అని, కక్షపూరితంగానే పెట్టారని వాదించారు. అయితే, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన ధర్మాసనం, బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. అంతకుముందు రాజస్థాన్ హైకోర్టు కూడా అతనికి స్టే ఇవ్వడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. యష్ దయాళ్‌పై ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ, ఆర్‌సీబీ యాజమాన్యం అతన్ని రిటైన్ చేసుకోవడంపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్నాయి. తీవ్రమైన నేరారోపణలు



ఎదుర్కొంటున్న ఆటగాడిని జట్టులో ఉంచుకోవడంపై అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు అరెస్ట్ చేస్తే లేదా విచారణ వేగవంతమైతే, ఐపీఎల్ 2026 నుంచి యష్ దయాళ్‌ను తప్పించే అవకాశం ఉంది. ఇప్పటికే యూపీ టీ20 లీగ్ నుంచి అతన్ని నిషేధించినట్లు వార్తలు వచ్చాయి. మైదానంలో వికెట్లు పడగొట్టి హీరోగా మారిన యష్ దయాళ్, ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని కోర్టులు స్పష్టం చేస్తున్న వేళ, ఈ యువ క్రికెటర్ భవిష్యత్తు ఇప్పుడు సందిగ్ధంలో పడింది. దీనిపై ఆర్‌సీబీ ఫ్రాంచైజీ అధికారికంగా ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# 36 బంతుల్లో సెంచరీ.. 54 బంతుల్లో 150..

## • విజయ్ హజారే ట్రోఫీలో

## వైభవ్ సూర్యవంశీ బీభత్సం

బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. రాంచీలోని జేఎస్‌సీఏ ఓవల్ మైదానంలో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు ఉన్నాయి. 226 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 36 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేశాడు. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీగా రికార్డులకు ఎక్కింది. కొద్దిలో డబుల్ సెంచరీ మిస్ అయినప్పటికీ, అతను సృష్టించిన ప్రభంజనం మాత్రం మామూలుగా లేదు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతివేగంగా 150 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. డివిలియర్స్ 2015 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై 64 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేశాడు. అయితే, వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల




మైలురాయిని చేరుకుని, డివిలియర్స్ కంటే 10 బంతులు తక్కువ ఆడి ఈ వరల్డ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు. కేవలం 14 ఏళ్ల 272 రోజుల వయసులోనే లిస్ట్-ఏ క్రికెట్‌లో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఏ ప్రొఫెషనల్ వన్డే టోర్నీలోనూ ఇంత చిన్న వయసులో ఎవరూ సెంచరీ చేయలేదు. ఇటీవలే ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఇతడిని భారీ ధరకు కొనుగోలు చేయగా, ఈ ఇన్నింగ్స్‌తో తానెందుకు స్పెషలో వైభవ్ మరోసారి నిరూపించుకున్నాడు. అండర్-19 ఆసియా కప్ ఓటమి బాధ నుంచి త్వరగానే కోలుకుని, సీనియర్ స్థాయిలో ఈ అద్భుత ప్రదర్శన చేయడం విశేషం.

# నా ఫేవరేట్ హీరోయిన్ కాజల్

## టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తన ఫేవరేట్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ అని తెలిపాడు. తాజాగా పాన్ ఇండియా మూవీ ఛాంపియన్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న నితీష్ కుమార్ రెడ్డి.. ఈ విషయాన్ని వెల్లడించాడు. ఛాంపియన్ హీరో రోషన్‌తో నితీష్ కుమార్ రెడ్డి సరదాగా చిట్ చాట్ చేశాడు. ఈ మూవీకి సంబంధించిన విషయాలతో పాటు వ్యక్తిగత ఇష్టాల గురించి మాట్లాడుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఛాంపియన్ రిలీజ్ అవుతుందని రోషన్ చెప్పగా.. తప్పకుండా చూస్తానని నితీష్ తెలిపాడు. ఈ ఇద్దరు స్నేహితుల్లా చాలా సరదాగా చిట్ చాట్ చేశారు. రోషన్ అనస్వర రాజన్ జంటగా ప్రదీప్ అద్వైతం రూపొందించిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మించాయి. ఇప్పటికీ ఈ మూవీ టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా నితీష్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. బెంగళూరు వేదికగా ఢిల్లీతో ఆంధ్ర టీమ్ తొలి మ్యాచ్ ఆడుతుంది. ఢిల్లీ తరపున కోహ్లీతో పాటు రిషభ్ పంత్ బరిలోకి దిగాడు.



# సూర్యకుమార్ వల్లే శుభ్‌మన్ గిల్‌పై వేటు

## • మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప విమర్శ

టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కారణంగానే శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిందని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. ఇద్దరూ ఫామ్‌లో లేని ఆటగాళ్లను కొనసాగించడం జట్టుకు శ్రేయాస్కారం కాదనే భారత సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. రెగ్యులర్ టీ20 టీమ్‌లో రెండు మార్పులు చేసిన సెలెక్టర్లు.. మిగతా జట్టును కొనసాగించారు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడిన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను తప్పించి ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. జితేశ్ శర్మను తప్పించి రింకూ సింగ్‌ను తీసుకున్నారు. అక్షర్ పటేల్‌కు తిరిగి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఈ టీమ్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. సూర్య వల్లే గిల్‌పై పక్కనపెట్టాల్సి వచ్చిందన్నాడు. 'ప్రపంచకప్ నేపథ్యంలో జట్టులో ఫామ్‌లో లేని ఒక్క ఆటగాడిని మాత్రమే కొనసాగించవచ్చు. అంతకంటే ఎక్కువ మందిని తీసుకుంటే జట్టుకు ఇబ్బందులు ఎదురవుతాయి. సూర్యకుమార్ యాదవ్ ఈ మధ్య అంతగా పరుగులు చేయడం లేదు. అందుకే శుభ్‌మన్ గిల్ జట్టులో చోటు దక్కలేదని నా అభిప్రాయం. సూర్య ఫామ్‌లో లేడని నేను చెప్పలేను. కానీ అతను పరుగులు చేయడం లేదు. శుభ్‌మన్ గిల్ మాత్రం ఫామ్‌లో లేడు. అతను పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కాస్త గందరగోళంగా కనిపిస్తున్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో లుంగి ఎంగిడి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను శుభ్‌మన్ గిల్‌ను తన బంతులతో ఇబ్బంది పెట్టాడు.

గురువారం,
డిసెంబర్ 25, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

## నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ’దండోరా’ మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో ’దండోరా’ ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. ‘అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని ’బలగం’తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం‘ అని చెప్పారు.

# ఆఖరికి సావే సచ్చిపోయింది

## మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. ’ది గర్ల్‌ఫ్రెండ్’ తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం ’మైసా’. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. ’నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది’ అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే ’మైసా’ పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. ’ది గర్ల్ ఫ్రెండ్’ చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్ట్స్ మూవీ ’మైసా’ కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో





వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, ’మైసా’ ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. ’మైసా’ అంటే ‘అమ్మ‘ అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, ’పుష్ప 2’లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే ’మైసా’పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఢిల్లీలో మెగా హంగామా..
# ‘పెద్ది’ షూటింగ్ లో రామ్ చరణ్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన తాజా చిత్రం ‘పెద్ది’ షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా మూవీపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ప్రేక్షకుల్లో విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా టీజర్‌లోని క్రికెట్ షాట్, ‘చికిరి చికిరి’ పాటలోని స్టెప్పులు జనాలను బాగా ఆకట్టుకున్నాయి. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌తో పాటు పలువురు బాలీవుడ్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ బర్త్‌డే కానుకగా సినిమా విడుదలకు సిద్ధమవుతుండటంతో, చిత్ర యూనిట్ షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ప్రస్తుతం ‘పెద్ది’ షూటింగ్ ఢిల్లీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్ కోసం చిత్రబృందం రాజధానిలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం, ఏపీ భవన్, పార్లమెంట్ పరిసరాలు, ఇండియా గేట్ వంటి ప్రముఖ ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అంతేగాక ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీతో పాటు ప్రధాని కార్యాలయ పరిధిలోనూ షూటింగ్ జరుగనుందన్న సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం, లైబ్రరీని సందర్శించి అధికారులతో భేటీ అయిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ‘ఆర్‌ఆర్‌ఆర్’ తర్వాత ఉత్తరాదిలో చరణ్‌కు ఏర్పడిన భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పుడు ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోంది. షూటింగ్ ప్రాంతాలకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా, అక్కడి పోలీస్ సిబ్బంది కూడా చరణ్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించడం విశేషం. ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక లొకేషన్లలో షూటింగ్ జరగడం చూస్తే, దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారని అభిమానులు భావిస్తున్నారు. మొత్తంగా ‘పెద్ది’ రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందన్న అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.








# ప్రభాస్ ‘రాజాసాబ్‘ సెన్సార్ పూర్తి..
# 3 గంటలకు పైగా రన్ టైం

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ‘ది రాజా సాబ్’ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హార్రర్ కామెడీ మూవీ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కాబోతోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్దికుమార్ హీరోయిన్లుగా నటించారు. సినిమా ట్రైలర్, పాటలు ఇప్పటికే విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ డిసెంబర్ 27న హైదరాబాద్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ పూర్తయింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి ఖ/యూ సర్టిఫికెట్ ఇచ్చింది. మరోవైపు, ఈ సినిమా రన్ టైమ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం రన్ టైం 183 నిమిషాలు (3 గంటల 3 నిమిషాలు)గా ఉంది. ఇన్ని గంటల పాటు ప్రేక్షకులను దర్శకుడు మారుతి థియేటర్ లో కూర్చోబెట్టగలరా అనేది ఆసక్తికరంగా మారింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ నుండి వస్తున్న వింటేజ్ స్టైల్ మూవీ కావడంతో, ఫ్యాన్స్ సినిమా కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# అఖండ-2 మేకింగ్ వీడియో విడుదల




బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన చిత్రం ’అఖండ 2’ ఈ సినిమాలోని కొన్ని పవర్‌ఫుల్ సన్నివేశాలను జార్జియాలో రూపొందించారు. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్‌లో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ’అఖండ 2: తాండవం’ భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి ఆట నుంచే మిక్స్‌డ్ టాక్‌ను ఎదుర్కొన్న ఈ సినిమా, ఆ తర్వాత నెగటివ్ జోన్‌లోకి వెళ్లడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. తొలి వారంలోనే తీవ్ర తడబాటుకు గురైన ఈ చిత్రం, చివరకు డిజాస్టర్ దిశగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. ’అఖండ’ సినిమా ఘన విజయం సాధించడంతో, దానికి సీక్వెల్‌గా వచ్చిన ’అఖండ 2’పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా భారీగా జరిగింది. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు, మలయాళం, హిందీ భాషలు, ఓవర్సీస్ మార్కెట్ కలిపి రూ.103 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదైంది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా భారీ నష్టాలతో ముగిసే అవకాశం ఉందని అంచనా. ’అఖండ 2’ బాక్సాఫీస్ పరంగా నిరాశపరిచినా, నందమూరి బాలకృష్ణ తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో తొలిసారి 100 కోట్ల గ్రాస్ మైలురాయిని అధిగమించారు. డిజాస్టర్ టాక్ వచ్చిన సినిమాతో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సినిమాపై మరింత ఆసక్తి పెంచేందుకు మేకర్స్ అఖండ 2 మేకింగ్ వీడియో విడుదల చేశారు. ఇందులో బాలయ్య యాక్షన్ సీన్స్, బోయపాటి డైరెక్షన్, లొకేషన్ ఇవన్నీ కూడా ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇందులోని పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్‌ని జార్జియాలో రూపొందింగా, ఇవి అలరిస్తున్నాయి.

# అనుమానాలపై క్లారిటీ ఇచ్చిన కియారా..

ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈమధ్య పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఈమె ఇప్పుడిప్పుడే బయటకు వస్తూ.. పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ.. పలు విషయాలను అభిమానులతో పంచుకుంటోంది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా ఈమె ప్రెగ్నెన్సీపై వస్తున్న వార్తలకు.. పెరిగిపోతున్న అనుమానాలకు తాజాగా స్పందించి క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ. ఈ ఏడాది తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇక బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందించలేదు.. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ కూడా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో ఈమె బికినీ ధరించింది. అదే సమయంలో ప్రెగ్నెంట్ కూడా.. దీంతో ఈమె బికినీ సన్నివేశాల కోసం ఏఐ ఉపయోగించారంటూ కొంతమంది కామెంట్లు చేశారు. దీనిపై కూడా ఆమె స్పందించింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా అద్వానీ మాట్లాడుతూ.. “నేను ఎప్పుడు గర్భం దాల్చాను? ఎలా షూటింగ్స్ మేనేజ్ చేశాను? అని చాలామంది అనుమానపడ్డారు. భయపడకు అంటూ నా కడుపులో ఉన్న బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని.. అటు గర్భం దాల్చినపుడు ఏడు నెలల వరకు షూటింగ్స్ లో పాల్గొన్నాను. అలా పాల్గొన్న ప్రతిసారి చిత్ర బృందం నాకు ఎంతో సహాయపడింది” అంటూ తెలిపింది. అలాగే వార్ 2లో బికినీ సన్నివేశంపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ.. “దీనిని చాలామంది ఏఐ అనుకున్నారు. కానీ బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ కూడా పాటించాను..”అంటూ తెలిపింది. మొత్తానికైతే ఇన్ని రోజులు తన గర్భం గురించి వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com